R.No.M 3152. Estd. 1930

LICENCE NO. 4.

జమీన్ రైతు

THE ZAMIN RYOT

THE ANDHRA NATIONAL KISAN WEEKLY, NELLORE. (S. I.)

సంపాదకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు.

సంపుటం 17 సంచిక 43 | శుక్రవారం - 25-10-46 - నెల్లూరు. | వెల 0—1—6

నెహ్రూ నెత్తురు కారుకుంటూ బయట పడ్డాడు.



నెహ్రూ, గఫర్‌ఖాన్, ఖాన్‌సాహెబ్ ప్రభృతులు గతవారంలో సరిహద్దు ప్రదేశం వజీర్‌స్థాన్ కొండజాతివారితో కలిసికొనవచ్చారు. అక్కడ యెక్కువగా పఠానులున్నారు. వారికి కాంగ్రెస్‌పై ద్వేషమును పుట్టించియున్నారు కొందరు. ఆదంతా జిన్నా-లెన్లె దొరలు కలిసి చేసిన కృషేనని అంటున్నారు. తత్ఫలితంగా ఆ ప్రాంతంలో సంచారంచేసేటప్పుడు నెహ్రూగారిమీద గుండ్లు పేలాయి. ఫిరంగులు కాలాయి. ఒకచోట రౌడీలు చుట్టుముట్టేశారు. వారిచర్యంలో నెహ్రూ బృందంవారి 12 కారులు పగిలిపోయాయి. అందరు దెబ్బలుతిన్నారు. గఫర్‌ఖాను చేతివ్రేళ్లు విరిగిపోయి ముక్కు పగిలిపోయింది. నెహ్రూకు, ఖాన్‌సాహెబుకుగూడా రాళ్లదెబ్బలు తగిలాయి. భారతదేశ స్వాతంత్ర్యస్థాపన సందేశమును తృప్తికరంగా వజీర్‌స్థాన్‌లో ప్రచారంచేసి గండాలను గడిచి క్షేమంగా బయటపడ్డారు, నెహ్రూగారులు. నిన్ననే ఢిల్లీ చేరారు. ఎలబడిపోయి యుండిన ప్రతి భారతీయుని హృదయంలో ఆనందం వేలు ధారాళంగా కదలుచున్నవి.

బెంగాలు భీభత్సం.

అనేక హత్యలు- వేలకొద్ది మతాంతరాలు జరిగాయి

పర్వుగావున్న ప్రతి కొంపను తగులబెట్టడం, గౌరవంగా బ్రతుకుతున్న ప్రతికుటుంబాన్ని తుదిచిపెట్టడం, వేలాది అమాయకులను హత్యచేయడం మొత్తం కుటుంబాలు కుటుంబాలనే బలాత్కారంగా మతాంతరులనుచేయడం, కాపురాలు చేస్తున్న స్త్రీలను వారి పన్నిహితుల కండ్లెదుటే మారుమనువులుచేయడం. పశువులను చిత్రవధచేయడం. పూజాస్థలాలన్నిటిని ధగ్మపరచడం-ఇవీ నేడు నవఖాలీ త్రిపురాజిల్లాలలోని కలకత్తా ప్రాంతాలలో జరుగుతున్నరాక్షసకృత్యాలు.

కల్లోలాల ప్రారంభం.

అక్టోబరు 10 తేది నౌఖాలీజిల్లాలోని బేగంగంజ్ ప్రాంతంలో మాజీ అసెంబ్లీసభ్యుడు ఒకబహిరంగసభజరిపి. 15 వేల మందిని రామ్‌గంజ్ పోలీస్‌ఠాణా అధికారి ఎదుటనే అతడు రెచ్చగొట్టగా వారు సభను వదలి వీధులపైబడి, దుకాణాలను దోచుకోవడం వాటిని తగులబెట్టడం ప్రారంభించారని. ఆ తరువాత రౌడీలు అనేక ముఠాలుగా చీలి వూరిపైబడినారని ప్రత్యక్షంగాజూచిన భారత సేవాశ్రమ సంఘకార్యకర్తలలో ఒకరుచేసినప్రకటనద్వారా తెలియవస్తున్నది. ఈ దురంతాలు సర్దార్, ఫెన్ని సబ్‌డివిజనులలో దాదాపు 200 మైళ్ళ వైశాల్యంగలప్రదేశంలో జరుగుతున్నవి. ఇప్పుడిప్పుడు ఆప్రదేశాలు దాటి రౌడీచర్యలు ప్రక్కజిల్లాలగు త్రిపుర, చిట్టగాంగ్ జిల్లాలకుగూడా వ్యాపిస్తున్నాయట.

దుండగీడుల పైశాచికచర్యలు.

ఇప్పటికి యీప్రాంతంలో పైశాచిక కృత్యాలు ప్రారంభింపబడి పక్షంరోజులుదాటినా, రోజురోజుకు గంటగంటకు దుండగీడుల దురంతాలు పెరిగిపోతున్నాయి. ప్రక్కజిల్లాలకు ఎగబ్రాకుతున్నాయి. యీ దురంతాలు జరిగేప్రదేశాల్లో వేలకొలందిప్రజలు హత్యలు చేయబడుతున్నారు. గృహాలు అసంఖ్యాకంగా అగ్నిజ్వాలలకు ఆహుతిఅవుతున్నాయి. అనేకమంది స్త్రీలను ఎత్తుకపోయి బలాత్కారంగా మతాంతరులను చేస్తున్నారు. చిన్నబిడ్డలను చెండాడుతున్నారు. యీవిధంగా నౌఖాలీజిల్లాలో దుండగీడుల విశృంఖలవిహారం విపరీతంగా సాగుతున్నది. గ్రామప్రజలు భీతిల్లి ఆత్మసంరక్షణనిమిత్తం అడవులలోకి పొలాలలోకి పారిపోతున్నారు. భయవిహ్వలులైన ప్రజలు ఆజిల్లాలనుండి వదలిపోతున్నారు. రౌడీలు బయటిప్రజలనెవ్వరినీ ఈప్రాంతంలోకి రానివ్వకుండా, అచ్చటిప్రజలను యితరప్రాంతాలకు పోనివ్వకుండా సాయుధపాణులై కావలికాస్తున్నారు. అడవులలో చిన్నబిడ్డలను దాచిపెట్టి. చాలామందిస్త్రీలు చెరువులలోదిగి. పీకమట్టంవరకు తలలుముంచి, కల్లోలాలసమయంలో ప్రాణాలు కాపాడుకుంటున్నారట. రామ్‌పూరు, దాస్‌గోహియా మొదలగు కొండపైనున్న గ్రామాలలోనివారందరు 10 తేదిరాత్రి అనిష్టాపూర్తిగా నిర్బంధంగా వేరుమతం స్వీకరించాల్సివచ్చిందట. సురేంద్రకుమారబోస్, రాజేంద్రలాల్ రాయ్ మొదలగువారిముందర్ల కిడవాలను రౌడీలుముట్టడించి, లోపలవుండువారిని చిత్రవధచేసిరి. తూర్పు బెంగాల్‌అంతా నరకకూపంగావుంది.

ప్రభుత్వ ఉదాసీనత.

ఇట్టి దురాగతాలు ప్రారంభమై పదిహేనురోజులైనా ఇంతవరకు అవి ఎంతమాత్రం అరికట్టబడలేదు. తూర్పుబెంగాల్‌లో కల్లోలాలకు మూలకారకుడైన ఒక మాజీ అసెంబ్లీసభ్యుడు కల్లోలాలనురెచ్చగొట్టి పూర్తిస్వేచ్ఛతో వీరవిహారం సాగిస్తుంటే, ప్రభుత్వానికి పరేపరేతెల్పినా అతడు నేటికి యధేచ్ఛగా తిర్గుతున్నాడు. నవఖాలీలో యిన్నాళ్లనుండి కల్లోలాలు జరుగుతుంటే ఒక్కడైనా అరెస్టుచేయబడలేదు. యీజిల్లాలో గూండాలచర్యలమూలంగా నష్టపడేవారికి, తోడ్పడేనిమిత్తం సహాయసంఘాలు కొన్నిపోయి, పోలీసులసహాయంలేక తిరిగివచ్చినవి. బెంగాల్‌రాష్ట్ర కాంగ్రెసుసంఘాధ్యక్షుడు సురేంద్రమోహన్‌ఘోష్ విధివిరామంలేకుండా కల్లోలితప్రాంతాలను దర్శించి, ఎప్పటికప్పుడు అచ్చట తీసుకోనవలసిన చర్యలనుగూర్చి, ప్రభుత్వానికి, గాంధీజీకి, కేంద్ర కాంగ్రెసువారికి తెలియజేస్తున్నారు. ఇన్నిరోజులవరకు యీకల్లోలాలకు కారణం ఏమోగూడా బెంగాల్ ప్రభుత్వానికి తెలియదని, అచ్చటకు పోవడం కష్టమని, అక్కడ సైనికసన్నాహాలు యెలా సాగుతుందేది తెలియదని 18 తేది ప్రధాని సుహ్రావర్ది బాధ్యతారహితంగా ప్రకటించాడు. గవర్నర్ బర్రోస్ చలవలారగించను డార్జిలింగ్‌చేరితే రెండోఆయనగూడా 19 తేదివరకు అచ్చటనేవుండినాడు. తూర్పు బెంగాలు భీభత్సంలో పదిరోజులపాటువుంది. గ్రామాలంతా స్మశానవాటికలైన తరువాత గవర్నరు, ప్రధాని, విమానంలో కల్లోలితప్రాంతాలలో పర్యటించినమీదట, యదార్థస్థితులనుఅప్పటికప్పుడు సేకరించి ప్రకటించిన పత్రికలపై విరుచుకపడ్డారు. ప్రధాని సుహ్రావర్ది. కల్లోలితప్రాంతాల్లోఅంతఎక్కువగానష్టంలేదట. ఈవిధంగా వీరిచర్యలు బహిరంగంగా గాకపోయినా, పరోక్షంలోనైనా సుహ్రావర్ది ప్రభుత్వం ఈ చర్యలకు మద్దతిస్తున్నదా అని అనుమానంవేస్తున్నది ప్రజలకు. సైనికరక్షణ సరిగాలేదు. పోలీసుల కాపలా చాలడంలేదట. దేశంలో ప్రభుత్వమే వున్నట్టులేదా!

ఆర్తులు.

జిల్లాలలోని వివిధప్రదేశాలనుండి ప్రాణాలు కాపాడుకొనే నిమిత్తం జిల్లాలోని రక్షణవుండు ప్రాంతాలకు వెళ్ళిపోతున్నారు. చాందపూర్ మొదలగు పట్టణాలంతా ఆర్తులతో నిండిపోయివున్నవి. బెంగాల్, అస్సాం రైల్వేవారు వీరికోరకుగా ప్రత్యేక రైళ్ళను నడుపుతున్నారు. రైళ్ళన్ని కాందిశీకులతో క్రిక్కిరిసిపోతున్నాయి. కలకత్తాకు యిప్పటికే కొన్నివేలమందిచేరారు. కలకత్తాలో యిద్దరు కాందిశీకుల రక్షణ వివాదంలోనే తిరిగి కాల్పులు జరిగాయి.

నష్టం

మాతన రాష్ట్రపతి ఆచార్యకృపలానీ, శరత్‌బోస్, బెంగాల్ రాష్ట్ర కాంగ్రెసు సంఘాధ్యక్షుడు, కల్లోలిత ప్రాంతాల్లో చాలాక్రిందుగా విమానంలో పర్యటన చేశారు గ్రామాలు కొన్నితగులబడడం దుండగీండ్రు వంటెనలు వగులగొట్టడం మొదలగు రాక్షసకృత్యాలన్నీ జూచారు. కొన్నిప్రాంతాల్లో దిగిగూడా విచారణలు చేశారు. కృపలానీ ప్రకటన ప్రకారం పరిస్థితి యింకా అదుపులోనికిరాలేదని. కల్లోలిత ప్రాంతాల్లో జననష్టం వేలల్లోవుంటుందని కొన్నిలక్షల ప్రజలను మతాంతరులను చేశారని తెలుస్తున్నది.

నాయకుల ప్రకటనలు.

తూర్పుబెంగాల్ దురంతాలపై "యివి కేవలం పశుకృత్యాలు"ని మౌలానాఆజాద్ ప్రకటనచేశారు. "ప్రాణమానవిత్తాల రక్షణే పద్ధతులు గీటురాయి. ముఖ్యంగా స్త్రీ రక్షణకుమించిన పరమోత్కృష్ట ధర్మంలేదు. స్త్రీని గౌరవింపజాలనివారు పశువుతో సమానమే. అల్పసంఖ్యాకుల శరీరసంబంధాలను తొలగించడం అధికసంఖ్యాకుల విధి. అల్పసంఖ్యాకుల రక్షించడానికిమారుగా భక్షింపదాని కుపక్రమిస్తే అది వీరలక్షణం కానేరదు అందుచేత తూర్పు బెంగాల్‌లోని మహమ్మదీయసోదరులు ఇస్లాంమత సూత్రాల సారమును గ్రహించి, అందుకు అనుగుణ్యముగా సంచరించి, ముస్లిములప్రతిష్ఠను నిలబెట్టగలరని ఆశిస్తున్నా"నంటూ ప్రకటన చేశారు.

'స్టేట్స్‌మన్' పత్రిక కల్లోలాలను గురించి ఇలా వ్రాస్తున్నది: బెంగాల్‌ప్రభుత్వ అసమర్థతకి యిది ఒక ప్రబలనిదర్శనం. ఇటీవలనే కలకత్తాలో కల్లోలపరిస్థితి ఏర్పడింది. అట్టి పరిస్థితిలో తూర్పుబెంగాల్‌లో ప్రధానమతాలకు చెందినప్రజలు అధికసంఖ్యలుగా వున్నారుకాబట్టి అక్కడి అధికారులు మతకలహాల నివారణకై ఎంతో జాగ్రత్తపడవలసింది. కానీ యిటువంటివి ఏమీ జరుగలేదు. యీవిషయంలో గవర్నరు, ప్రధానమంత్రి బాధ్యతారహితంగా, చేతగానితనంతో ప్రవర్తిస్తున్నారా! అని ప్రకటించింది.

"నవఖాలీజిల్లాలో 250 చదరపుమైళ్ల వైశాల్యంగల ప్రాంతంలో అక్టోబరు 10 తేది లగాయతు అమాయకులు పశువుల హింసకు బలియవుతున్నారు. అక్కడి స్త్రీలఅపహరణ, గ్రామాలను దగ్ధపరచడం వేలకొలంది ప్రజలచే నిర్బంధంమీద అన్యమతాలు స్వీకరింపచేయడం మున్నగు ఘోరకృత్యాలు సాగుతున్నాయి..............యీవిషయంలో గవర్నరు అతనికిగల ప్రత్యేక బాధ్యతలను నిర్వహించలేదు. కాబట్టి బెంగాల్ గవర్నరును తొలగించాల్సిందని" అఖిలభారత హిందూ మహాసభ కార్యదర్శి అశుతోష్‌లహరి యిండియామంత్రికి విజ్ఞప్తిచేస్తూ కేబిల్‌పంపారు.

తూర్పుబెంగాల్ భీకర పరిస్థితికి మహాత్ముని హృదయావేదన యెక్కువయింది. "మానభంగమే అయ్యేట్టుంటే విషంతినైనా ఆత్మహత్య చేసికోండి" అని ఒక్కమాట పలికారు. కాంగ్రెస్ కార్యవర్గ సమావేశానంతరం గాంధీజీ పరిస్థితులను స్వయంగా చూచుటకు ఆజిల్లాలకు వెళతారట.

గంగవరం ఇనాం గ్రామ రైతులకు జిరాయితీ హక్కు వున్నది.

నెల్లూరు సబ్‌జడ్జి తీర్పు.

కోవూరు తా॥ గంగవరం శ్రోత్రియందారు రైతులమీద దావా తెచ్చియుండెను. ఆగ్రామం ఎస్టేటు క్రిందకు రాదనియు, రైతుల స్వాధీనంలోవుండే భూములను తన స్వాధీనపెట్టవలెననియు ఇనాందారు వాదము.

నెల్లూరు ప్రిన్సిపల్ సబ్‌జడ్జి శ్రీ యస్. తులసీదాసునాయుడుగారు కేసును విచారించి తీర్పుచెప్పిరి. గంగవరం యినాంగ్రామము. 1936-1945 వరకు చట్టములకుపూర్వమే ఎస్టేటుక్రింద అన్వయిస్తున్నదనియు, అందులోని సాగుబడి భూములయందు రైతులకు జిరాయితీహక్కు వున్నదనియు చెప్పుచు ఇనాందారుతెచ్చిన దావాను త్రోసివేసిరి. —మా. వి.

దిపృథ్వీ ఇన్‌షూరెన్సు కంపెని లిమిటెడ్, మదరాసు.

★

జారీచేయబడి చెల్లించబడిన మూలధనము

రు. 15,00,000

అధ్యక్షుడు: సర్. ఎన్. గోపాలస్వామి అయ్యంగార్, సి. ఎస్. ఐ., సి. ఐ. ఇ.

మేనేజింగ్ డైరెక్టర్: శ్రీ యస్. పార్థసారథి బి. ఎ., బి. యల్.

లైఫ్ – ఫైర్ – మెరైన్ – మోటార్ – వర్క్‌మన్సు కంపెన్సేషన్ – ఫిడెలిటి గారంటీ మొదలగు సమస్త విధములైన ఇన్స్యూరెన్సులు చేయబడును.

రాయజీవీధి, నెల్లూరు. } మురుపూరు కోదండరామరెడ్డి, ఆర్గనైజరు.

స్వర్ణోత్సవ - ఆగమనసందర్భంలో



పండిత డి. గోపాలాచార్యులవారి
జీవామృతము
వీలది పిండ్లుగ ప్రజారోకము నకు అమూల్య సేవచేయుచు, ప్రజలఆరోగ్యమును పెంపొందించుచు. ఆనంద సంతృప్తు లను కల్గించి, ప్రజానురంజక మైనదని పెల్లడించుటకు గర్వించుచున్నాము.
ఆయుర్వేదాశ్రమం లిమిటెడ్
టి.నగర్ ... మద్రాసు.
EASTERNS 379

కాకర్ల కామాక్షయ్యగారి
పక్షవాత నివారిణీ డిపో.
మా "భువనేశ్వరి గుళికలు" (రిజిష్టర్డు)
పక్షవాతం, ధుర్రవాతం, చప్పు, తిమ్మెర్లను త్వరలో గ్యారంటీగ కుదుర్చును. డా॥ కాకర్ల కామాక్షయ్యగారి ఫోటో ట్రేడ్‌మార్కుగల ఔషధము మాత్రమే వాడుడు. ఇంతకు మించి నది ప్రపంచములో లేదు.
8 రోజులకు ఔషధముల సెట్ రూ. 7—0—0.
ప్యాకింగ్ పోస్టేజి ప్రత్యేకము.
కాకర్ల వెంకటప్పయ్య,
నేటివ్ డాక్టరు, పక్షవాత స్పెషలిస్టు,
188 కాకర్లవారివీధి, నెల్లూరు.

డాక్టర్ పెంచలయ్య
చర్మరంజన్
(రిజిష్టర్డు)
చర్మరోగములకు
చర్మరంజన్ డిపో నెల్లూరు

లోకాభిరామాయణం.

* నేతాజీ ఇల చిరంజీవి:
* బ్రిటిష్‌సేన తరలిరావలె.
* వజీరిస్థాన్ విచిత్రాల స్రష్టలు.
* రైల్వేపలె మోటార్ రవాణా-

—చుండి జగన్నాథం.

నేతాజీ ఇల చిరంజీవి: సుభాషబాబు 'కంఠ, నెత్తురుగల్గిన దేహంతో వున్నాడని కింతద్రయాజీ నెహ్రూజీని నవాల్‌చేసి మాట్లాడినారు. పార్వర్డుబ్లాకు వారు నేతాజీ వజీవుడని విశ్వసిస్తున్నారు. నేతాజీ భారతప్రవేశానికి ఏర్పాట్లన్నీ చురుకుగా జరుగుతున్న వని ఇంకొకవార్త వెల్లడియైనది.

నేతాజీ ప్రత్యక్షంకావల్సిన సమయమదేనా: సంపూర్ణంగా అధికారం మనహస్తగతం కాకుండా భారతప్రభుత్వంలో మనం ప్రవేశిస్తే, సామ్రాజ్యవాద విరోధనమరం అంతర్యుద్ధంగా మారుతుంది అని రాంపూర్‌లోనే లోగడ సుభాషబాబు హెచ్చరించారు. ఈనాడు జయప్రకాశ్, అరుణఆసఫాలీ అనేదీ అదే గదా: ఖాన్అబ్దుల్‌గఫర్‌ఖాన్ పొలిటికల్ డిపార్టు మెంటుపై అరోపించిన నేరముందారణి ఏమిటిది? వజీరిస్థాన్‌లో సామ్రాజ్యవాదుల రెండవరంగం తాత్పర్యం ఏమిటి?

అగస్టులోవలె తిరిగి అన్నిజాతీయశక్తులు తాత్వికంగా పరస్పరం సన్నిహితమవుతున్నవి. తిరిగి జయప్రకాశ్ విప్లవోత్సాహం, సూక్ష్మదృష్టి. నేతాజీ గాంభీర్యం కలిసి, ఏకరంగాన, ఏకకత్యంలో మిళిత మయి దేశాన్ని నడిపించవలసిన తరుణం ఆసన్నమైనదేమో!

బ్రిటిష్‌సేన ఇండియానుండి తరలిరావలెనని లండన్‌లో ఇండియాలీగ్ కోరింది. అవును. ఆసేన మన తలకుమించిన బరువు. వద్దు, మనకువద్దనేవద్దు.

వజీరిస్థాన్ విచిత్రాల స్రష్టలు పొలిటికల్ డిపార్టుమెంటువారైతే, విచారించవలసిందేనని నెహ్రూజీ అన్నారు.

అవును. విచారించి, నిజమనితెలిస్తే, వాండ్లు దుంపతీసి గంపకెత్తవలె. వారికి ఎట్టిశిక్షవిధించినా బాధలేదు.

అసలు ఈ పొలిటికల్ డిపార్టుమెంటుకే పోయే కాలం వచ్చింది. సంపూర్ణ స్వతంత్రభారతంలో, ఈ సామ్రాజ్యరక్షక భటవర్గాన్నివుంచము.

మోటార్‌పరిశ్రమ చాలముఖ్యమైనది. మోటార్ రవాణాను బొంబైలో ప్రభుత్వం వశపరచుకుంటున్నది. చెన్నపట్నంలో సర్కార్ సిటీసర్వీస్ నడుస్తున్నది. ట్రాంబండ్లు, ఎలెక్ట్రిక్ రైళ్లు-వీటితోబాటు మోటార్‌రవాణ చెన్నప్రభుత్వం వశంకావాలె. ప్రయివేట్ మోటార్ ఆపరేటర్లు తాము హింసపడి మనల్ని హింసించడమేగాని, ఇతర ప్రయోజనంలేదు. మోటార్ వర్కర్ల శ్రేయస్సు దృష్టితో చూచినా, ఇకమీద రైల్వేపలె మోటార్‌రవాణావుంచేనే బాగుంటుందని తోస్తుంది.

పెదచెఱుకూరు

6 తేది శ్రీరామ గ్రంథాలయమును నెలకొలిపారు. అధ్యక్షుడు పలగాని రామచంద్రారెడ్డి, శ్రీకంఠం ఆదినారాయణశర్మ కార్యదర్శి. —జేనామ్.

వెయ్యి ఎకరాల మాగాణి మాడిపోతోంది.

కాపులకిచ్చే బోనసు సౌనలకుగూడా యివ్వవలెను.

గుంటూరుజిల్లా బాపట్లతాలూకాలో సౌనలమీద ఆధారపడి 2500 యెకరాలవరకు పండుతుంది ఎక్కువకూలీలు వెచ్చించలేక రెండుసంవత్సరాల నుండి పూడికలు యెత్తక, సకాలానికి వానలు కురియక షుమారు వెయ్యియెకరాలు యెండిపోతూవున్న ది. కాపులకు వలె సౌనలకుగూడ సబ్సిడి యిప్పించ సాయపడండి.

—గుంటూరుజిల్లా కిసాన్‌కాంగ్రెస.

వెంగిలి గండి పూడ్చండి

1750 ఎకరాలు పండుతుంది.

నెల్లూరు తాలూకాలో కట్టువపల్లె, లబ్దిపోలు, కొండుకుదురు యీ మూడు గ్రామాలకు పారుదలగు కండ్లేరుకాల్వ మనుబోలువద్ద పూడిపోయి 30 సంవత్సరాలైంది. అప్పటినుండి 1750 యెకరాలు పలించడమేలేదు. పెట్టిన అర్జీలు యేమవుతున్నవో! ఆగండిపూడిస్తే 15 వేల మందిమి బ్రతికిపోతాము.

—నన్నారెడ్డి కోదండరామిరెడ్డి.

వైద్యం

స్వస్థవృత్తము

పుల్లగుండ్ల నరసింహశాస్త్రిగారు,

—ఆయుర్వేదాచార్య.

ఇంద్రియంబులుపరియు, వ్యక్తేంద్రియార్థ
ములను, చక్కగ నెరవేర్చగలిగినపుడె
పురుషార్థంబులవి. పరిపూర్తినొందు,
జీవయాత్రయు సుఖముయి, చెల్లుచుండు.

నేటివారు కాలనియమంబులాటింప
కవసరంబెరుంగక, విరతముగ,
నవ్యభూమ సేవనముసేత, నిత్యముల్
గాటదిగి, లెక్క కష్టదశలు.

"పౌర్డు సైటు", "లాంగుసైటు" "హెడ్లైటులు"
"హార్డు విక్నేములు"ను, నవ్యతస్థి
తప్రకార సేవితములంగు, నవ్య రూ
మాదికములు. వంములగును తెలియ.

చెడ్డదంచు, దీని సేవింపదగదంచు,
తనగదగిన వస్తు, వదవిలేదు
వాడుకొను టెరింగి, వర్తింపనప్పియు
మంచిదగును, వస్తు మర్మమిదియు.

మంచిదనుచు, దీని మరిమరి సేవింప
దగు నటంచు, చెప్పదగినవస్తు
వెటనులేదు, వాడు టెరుగకయున్నచో,
వదియె చెడ్డవస్తువై, రహించు.

తాష్లూరు

ఎన్నివిధాలో సహాయపడతాము హయ్యర్ ఎలిమెంటరీస్కూలును మిడిల్‌స్కూలుగా మార్పించండి అని బ్రతిమాలుకుంటే కనికరమేవుట్టను మా గోవిందురెడ్డిగారికి. కథవటరో జన్నా శ్రీగంటచూడండి.

—గురవారెడ్డి.

లండన్ పులినిచూచి బెజవాడనక్క వాతపెట్టుకున్నది.

లండన్‌లో కమ్యూనిస్టులు లేవదీసిన బలవద్గృహప్రవేశోద్యమాన్ని, కొద్ది యెత్తున బెజవాడ కమ్యూనిస్టు భయ్యాలు మొదలుపెట్టారు.

ఇల్లులేనివారికి వుల్లాసంగానేవుంటవచ్చు ఇది. కాని వక్ల వాతలు తేలేసరికి కష్ట తేలపేయడంగూడ జరిగిందిలెండి. అంతా ఒకరోజులోనే పుట్టుక-చావుగూడాను.

ఓడిపోయినా ఓటమిని అంగీకరించరుగా మన మాస్కో మిత్రులు! అది గూడా కుదరనప్పుడు పరాజయం తాత్కాలికమేనని మహావిజయానికది మార్గదర్శకమని సోవియట్ వేదాంతం చెప్పింది.

అసలు కథేమంటె బెజవాడలో ఖాళీస్థలాలలో యిండ్లు వేసుకొనేవుద్యమం లేవదీశారు. ఇండ్లులేనివారికి యిది బాగానచ్చుతుంది! ఐస్త్రీలలో యిండ్ల సమస్య ప్రధానమాయె.

ఇంతేం సరే అంటే సరే అనుకోని, సాయుధ సాధన సంపత్తితో ఇళ్లువేసుకోలేయారు.

కాని ప్రభుత్వ మంటూవుంది; ప్రజలువున్నారు; న్యాయం సంపూర్ణంగా నశించలేదు. నల్గురూ తిరిగే నాల్గవదుమ స్థలంలో - అడ్డంగా పాకలువేస్తుంటే అంధరికీ యిబ్బందే. ప్రభుత్వంతో నిమిత్తంలేకుండా ఆ ప్రాంతం ప్రజలే పూనుకున్నారు.

కొత్తగా నిర్మిస్తూన్న యజ్ఞసైన్యం వుండిగదా యని, యుద్ధానికి తలపడ్డారు. ప్రజాబలంముందు యీ యంత్రసైన్యం యేమూలకు?

పత్రిక వుండి బయటివారిని మోసగించేందుకు! దెబ్బలు తిన్నవారి ఓప్పిబొమ్మలు తెల్లవారేసరికి ప్రత్యక్షమైనాయి. ఆరోజుకు బయట వూళ్లవారిని నమ్మించ గల్గారేమోగాని, విజయవిలాసమీద అందరకు తెలిసింది.

లండన్ పులినిచూచి బెజవాడ నక్క వాతపెట్టుకున్నదని నక్కున నవ్వారు.

—కోలనార్.

అడవుల కొట్టేస్తున్నారు

అడవులబిల్లు పాసుచేశామని మదరాసు ప్రభుత్వం ప్రకటించటంతోనే జమీందార్లు మేలుకొని ముందటికంటె అతివేగంగా, అడవుల్ని కొట్టించివేస్తున్నారు. అందువల్ల రైతులకు. కూలీలకు చాలానష్టముకలుగుచున్నది. కలపసామానులు, వంటచెఱకు, ఆకు మొదలగునవి లభింపకపోతున్నవి.

కావున రైతులు, కూలీలు సంయుక్తశక్తితో జమీందార్ల నెదిరించి ఎక్కడికక్కడ అడవులను కొట్టనివ్వక ఆపివేయవలెనని ప్రార్థిస్తున్నాము లేక పోయినచో అడవులబిల్లు అమలులోనికి రాకపూర్వమే అడవులన్ని నాశనమైపోగలవని హెచ్చరిస్తున్నాను.

—పి. రాజగోపాల్‌నాయుడు,
చిత్తూరు జి రై. కాం. అధ్యక్షుడు.

చిత్తూరుజిల్లా రైతుకాంగ్రెస్‌మహాసభ

15 తేది పాకాలలో సైమహాసభ ఆచార్య రంగాగారి అధ్యక్షతన జరిగింది. రాజమన్నారుగారు ప్రారంభించారు. తిమ్మారెడ్డి, పాకల వెంకట్రామానాయుడుగార్లుగూడ మాట్లాడిరి. భూగాకుమీద కంట్రోలుండరాదని, కామీప్రణాళిక కావలెనని, రైతుకూలీప్రజారాజ్యాన్ని సాధించాలని మున్నగు 30 తీర్మానాలు చేశారు. తర్వాత ఎన్నికలుజరిగి పి. రాజగోపాలనాయుడు, సోమ రామరెడ్డిగార్లను అధ్యక్ష కార్యదర్శులుగ ఎన్నుకొనిరి.

—ఓ. వి.

నెల్లూరుజిల్లా లేబరు టీచర్ల మొర.

ప్రతినెలా జీతాలు 10 తేదిలోపుగ యిప్పించమని, గవర్నమెంట్ రూల్సుప్రకారం యిప్పించమని, ఇంక్రిమెంట్లు సకాలంలో యివ్వమని, భార్యాభర్తలు టీచర్లుగావున్నవారిని ఒకేవూళ్లోవుండాలని మొదలగు సౌకర్యములు సక్రమంగా జరిపించమని సైసంఘంవారు ఎ. సి., వి. వి. రెడ్డిగార్ల ఆధ్వర్యాన జిల్లా కలెక్టరుకు మెమోరాండం సమర్పించుచున్నారు.

మీకే పుస్తకములు కావలసినను
వేంకట్రామ అండ్ కో.
పబ్లిషర్స్ బుక్‌సెల్లర్స్ & స్టేషనర్స్
ట్రంకురోడ్డు, నెల్లూరు.

ఇనాం రైతుల స్థితి దుర్భరం

జమీన్దారీ, ఇనాం విధానాల రెంటిని ఒకే శాసనంద్వారా రద్దు జేయవలెను.

ఆంధ్రరాష్ట్ర యినాం రైతులసభ విశేషాలు.

7 వ ఆంధ్రరాష్ట్ర ఇనాంరైతుల సభ 16 తేది ఒంగోలులో శ్రీ అరికెపూడి రామనాథం చౌదరిగార ధ్యక్షతన జయప్రదంగా జరిగింది. శ్రీ గోగినేని లక్ష్మీనారాయణగారు సభను ప్రారంభించారు. సభ పుదయం 10-30 నుండి 12-30 వరకు విరామంలేని కార్యక్రమంతో జరిగింది. సభకు రాష్ట్రంలోని యినాం ప్రాంతాలన్నిటినుండి ప్రతినిధులు చాలామం దివచ్చారు. వారివారి పరిస్థితులను సమగ్రంగా చెప్పుకున్నారు.

ఆహ్వాన సంఘాధ్యక్షోపన్యాసం.

ఆహ్వానసంఘాధ్యక్షులు మారెళ్ళ కోటయ్యగారు పుపన్యసిస్తూ, అనేకతరములనుండి యినాం గ్రామములలో యినాందారులు, రైతులకు బిరాయితీహక్కు యివ్వక పన్నులు పెంచడం, మార్చుటా నానాయి బ్బందులు పెట్టుచున్నారని, అందువలన యీబాధలు పడలేక అనేకమంది రైతులు యినాం గ్రామములు వదిలిపెట్టి వెళ్ళారని, అందువలననే సర్కారు గ్రామాలకంటె యినాంగ్రామాల్లో జనసంఖ్య ఎన్నో రెట్లు తగ్గిపోతున్నదన్నారు. ఇనాందార్ల హక్కుల గురించి మాట్లాడుతూ జమీన్దారులకు పన్ను హక్కు (మేలువారం) తప్ప భూమిహక్కు లేదని మన చట్టములు చెప్తుంటే జమీన్దార్ల వద్దనుండి భూమిపొందిన యినాందార్లకు ఎలా హక్కువుండో తెలియడంలేదని, యినాంరైతుల విషయంలో జస్టిస్ పార్టీకంటె మన ప్రభుత్వం వెనుకంజవేయడం హాస్యాస్పదమని, యినాంరైతుల హక్కుల రక్షణకు సంఘీభావంతో కలిసి పనిజేయాల్సిన బాధ్యత ఎంతోవుందని చెప్పారు.

ప్రారంభోపన్యాసం.

శ్రీ గోగినేని లక్ష్మీనారాయణగారు సభను ప్రారంభిస్తూ, "జమీన్రైతులవలె మనం (యినాంరైతులు) తమ హక్కులకొరకు పోరాడక పోవడమే ఇప్పటి యినాంరైతుల దుస్థితికి కారణము. 1937 లో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినపుడు చాలా కృషిచేశాం. జమీన్రైతులతోగూడ యినాంరైతులకు తగినంత రక్షణ యివ్వవలసిందిగా ఆందోళనచేశాము. ఆతరువాత ఆనాటినుండి యీనాటివరకు ఐక్యమత్యంతో పని చేయకపోబట్టే జమీన్రైతులు సాధించిన హక్కులనుగూడా సాధించలేకపోయాము తిరిగి యిప్పుడైనా పుత్సాహంతో ముందుకువచ్చి కార్యాచరణకు పూనుకోవడం సంతోషకరమైనదే. యినాంరైతుల సమస్య, జమీన్దారీ సమస్య రెండూ ఒకటే. కాని కాంగ్రెస్ప్రభుత్వం యినాంరైతుల విషయంలో జస్టిస్పార్టీకంటె వెనుకంజవేయడం రైతులలో నిరుత్సాహాన్ని, నిస్పృహను కలుగజేసింది. కాని మనం నిస్పృహకు తావివ్వకుండా ప్రభుత్వంచేత పని చేయించుకొనే దానికి ఆందోళనచేస్తాం.

"ప్రకాశంగారి రిపోర్టువలన మనం ఎట్లా లాభ పడుతున్నామో, దానిని తీర్చుకొనేందుకు మనం మన పట్టాలను తెలపాలి. పట్టాలుఅంటే ఇనాంలు అన్నీ రావలసిందని మనంకోరుతున్నాము. వారు అలాగంగా చేయలేదా, దానికి మన అసంతృప్తిని ప్రకటిస్తాము.

"ఇనాందారులు శాసనం వస్తుందని ముందే ఆస్తులను అమ్ముకొని లాభముపొందారు. మేమువాటిని రద్దుపరచే శాసనంతేవల్సిందిగాప్రధానిప్రకాశంగారిని కోరము. ఇనాందారులు, అగ్రహారందారులు తేస్తే వ్యతిరేకంగా యినాంరైతులు ఆందోళన చేయనందువల్ల మనం వెనుకబడుతున్నాము. ఇనాంరైతులకు ఒక విశిష్టమైన కార్యక్రమం, ఆదర్శంవుండని మనం గట్టిగా వాటగలిగితే ప్రభుత్వం మనమాట తప్పక వింటుంది.నవరణలుఏమీ లేకుండానేజమీన్దారీలతో అగ్రహారాలనుగూడ రద్దుపరచాలని ఆందోళనచేయాలి. ఇనాంలు రద్దయ్యేవరకు మనంనిద్రపోమని కంకణంకట్టుకొని పనిచేస్తామనప్రతిజ్ఞచేసుకుంటున్నా మన్నారు. ప్రకాశంగారి మంత్రివర్గంమీద తమకు విశ్వాసంవున్నదని చెప్పారు.

కమ్యూనిస్టుల కపటనాటకాలను, వారిరైతాంగ వ్యతిరేక ధోరణిని వివరిస్తూ, "కమ్యూనిస్టులుగూడా మనసంఘే ఇనాంరైతుసంఘాలని, రైతుసంఘాలని పేరుపెట్టుకొని వ్యవహారం సాగిస్తారు. వారిపార్టీ అభివృద్ధికి వారు పనిజేస్తారుగాని, వారికి రైతులమీద ఏలాటి సానుభూతిలేదు. కాబట్టి వారివలలో ఎవరూ పడక కాంగ్రెస్ అనుసరిస్తారని, కాంగ్రెస్రైతు సంఘాల్లో పనిజేస్తారని ఆశిస్తున్నానన్నారు.

అధ్యక్షోపన్యాసం.

అధ్యక్షులు రామనాథంచౌదరిగారు మాట్లాడుతూ యినాందారులకు ఈయినాములు మతిసంబంధమైన సేవజేయుటకు బహుమానంగా యిచ్చిన బహుమానములని, యీదానంయిచ్చుటలో అదివులుగాని, వాస యోగ్యమైన ప్రదేశములుగాని వారికి యిచ్చినుండలేదని, అప్పటి 'లా' గూడా దాన్ని అంగీకరించదని, కుడివరం, మెలువరంలుగూడా తమదేనని చెప్పుకోడం చాలాఅన్యాయమని చెప్పారు. శివాల్లు, ఇంద్రిగలుగూడా అగ్రహారాలవంటే వున్నవని, వాటిని గూడా ఎస్టేట్లుగానిర్ణయించి, రద్దుపరచవలననీ, అగ్రహారరైతుల కష్టసుఖాలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి తెలుపుకోవాలని, పత్రికలద్వారాగూడా ఆందోళన సాగించాలని సుడివిరి.

తీర్మానములు.

1. శివాయిలు ఇంద్రిగలు వగైరాలు పూర్తిగా ప్రభుత్వంవారు యినాం గ్రామములుగానే పరిగణించులాగునను, వాటికిగూడా ఎస్టేటు ల్యాండు ఆక్టు వర్తించునట్లు చేయవలసిందిగా ప్రభుత్వాన్ని గోరుచూ, (2) అనుభవరీత్యాగాని, రికార్డు రూపేణాగాని అగ్రహారములలో సాముదాయక భూములయొక్కయు చెరువుల, బనవుల వగైరా వివరములను సేకరించి తిరిగి వాటిని సాముదాయక భూములుగానే పరిగణించుచు గ్రామ సాముదాయక పనులకు అవసరములేని భూములలో 25 యకరములకు మించని భూమిని, భూవసతిలేని రైతులకు, స్వయంగా జేసుకొనుటకు హక్కువుండులాగున శాసనము చేయవలెనని (3)జమీన్దారీ, యినాందారీ సమస్యలు రెండూ ఒకటేగాన వేరువేరుగా శాసనములు చేయక ఒకే శాసనములో ఈరెండు విధానములను రద్దుచేయవలసిందిగా ప్రభుత్వాన్నికోరుతూ (4) రైతుకు ప్రభుత్వానికి మధ్యమధ్యవర్తిలేకుండా రద్దుజేస్తామని తీర్మానించిన కేంద్ర కాంగ్రెస్ కమిటీని అభినందిస్తూ (5) మద్రాసుప్రభుత్వంవారు జమీందారీ, యినాందారీ రద్దువిషయంలో తమ సలహాలను కాంగ్రెస్ కార్యవర్గానికి పంపేముందు ఆంధ్రరాష్ట్ర జమీన్రైతుసంఘం, ఆంధ్రరాష్ట్ర ఇనాంరైతుసంఘాల సలహాలను తీసుకోవాలని ప్రభుత్వాన్నికోరుతూ (6) ఎస్టేటు గ్రామములోని సర్వీస్యినాములు, ప్రయివేటు ల్యాండులూ ములు, స్వంతసేద్యపుభూములు, రైతులస్వాధీనములో వున్నయెడల, అట్టి భూములయందు రైతులకు శాశ్వత బిరాయితీహక్కులు ఏర్పడునట్లుగా మద్రాసు గవర్నమెంటునుకోరుతూ (7) ప్రకాశంపంతులుగారి మంత్రివర్గాన్ని ప్రశంసిస్తూ తీర్మానించారు.

కార్యవర్గం.

శ్రీ గోగినేని లక్ష్మీనారాయణగారిని గౌరవాధ్యక్షులుగ, శ్రీ అరికెపూడి రామనాథచౌదరిగారిని అధ్యక్షులుగ, మారెళ్ళ కోటయ్య, వలసాని రామచంద్రయ్యగార్లను కార్యదర్శులుగ, జిల్లాలవారిగా కార్యవర్గ సభ్యులను ఎన్నుకొన్నారు. —మా విలేఖరి.

వడపోతకు నేను వ్యతిరేకిని

విద్యార్థులకు ఆచార్య రంగా ఉద్బోధ

16 తేది సాయంత్రం ఆచార్య రంగాగారి గౌరవార్థం ఒంగోలు విద్యార్థికాంగ్రెసువారు సభను ఏర్పాటుజేశారు. సభకు ఆంధ్రరాష్ట్ర రైతుకాంగ్రెసు అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి వెంకటసుబ్బయ్యగారు అధ్యక్షత వహించారు.

విద్యార్థికాంగ్రెస్ యువకులు "నమో రైతురంగా" అని పాట మృదుమధురంగా పాడారు. అధ్యక్షులు సభనుప్రారంభిస్తూ ఒక్కొక్క విద్యార్థి తమకర్తవ్యాన్ని తెలుసుకొని, ఒక్కొక్కరు కనీసం ఒక్కొక్క రంగాగారైనాకావాలి.అని హెచ్చరించారు.

రంగాగారు పుపన్యసిస్తూ;

"మీరు నన్ను పుపన్యసించవలసిందిగా కోరడంకంటె ఆంధ్రరాష్ట్రకాంగ్రెస్ ఆశీర్వాదబలాన్నిపొందేదానికే. యిదివరకు నేను మీసభల్లో జాతీయవిప్లవ శక్తులుగల సభలలో పుపన్యసిస్తుంటినా, యిప్పుడో ఆంధ్రరాష్ట్రకాంగ్రెస్అధ్యక్షుడుగ మీకు హామీయిస్తున్నా. మీలో చాలమందికి డిగ్రీలు సంపాదించాలని పుద్దేశ్యాలుంటవి. కాని నామటుకునాకు, ఎన్నోత్యాగాలుజేసి, ఎందరినో స్వాతంత్ర్యరంగంలో బలియిచ్చి, నవ్యకాంతులతో, దేదీప్యమానంగా కాంగ్రెస్ఆదర్శాలతో సత్వరస్వాతంత్ర్య సంపాదనకు, విద్యార్థుల హక్కులరక్షణకు పాటుబడే విద్యార్థికాంగ్రెస్ సభ్యులైనాడంటే నాకు వారియందు ఎంతోగౌరవం, ఎంతో ఆదరం. అంతకంటె డిగ్రీయేలేదని గట్టిగా నమ్ముతున్నాను.

డిటెన్షన్, పరీక్షపద్ధతిని గూర్చి మాట్లాడుతూ "యీ పరీక్షలు ఎందుకు పెడుతున్నారో తెలియడంలేదు. విద్యార్థుల కర్తవ్యమేట్లు బోధించడం సంతృప్తనేగాని, పబ్లిక్ పరీక్షలకు పొయ్యేలోపుగ ఒకసారి విద్యార్థులను కూర్చోపెట్టడం, యీ డోర్ గేట్ పద్ధతి బొత్తుగాబాగులేదు.మనదేశ చరిత్రలోయింతటి బాధ్యత వహించే విద్యార్థికి చదువాలని జ్ఞానం వారికుండాలిగాని సంతకాలేమి అవసరం లేదనుకుంటా. పంతుళ్ళల్లో సత్తావుంటే ఒకటికి నాలుగుసార్లు బోధించడం బాగుంటుందేగాని చేతగాక "వడపోత" పోయడం మాత్రం ఒప్పుకోవలసి.

"మీరు యీపరీక్షలు, యీడిటెన్షన్లకు వ్యతిరేకించాల్సిందే, ప్రతిఘటించాల్సిందే. మీలో, మీవిద్యార్థి కాంగ్రెస్లో సత్తా సామర్థ్యాలున్నంతవరకు మీరు మంత్రులనుగాని, ఎవరినిగాని ప్రాధేయపడకోవడం కేవలం చేతగానిపని. మీరు ధైర్యంగానిలబడి, త్యాగాలుజేసి, పీటని ప్రతిఘటించారంటే, ఇంతటి సత్తా సంపాదించిన విద్యార్థికాంగ్రెస్ పుద్యమశక్తిని అందరు గుర్తిస్తారు, మీపని నెరవేరుతుంది, మీసాహస కార్యాలను మేము గర్విస్తాంగూడా. రాష్ట్రకాంగ్రెస్ ఎల్లప్పుడూ మీఅండన వుంటుంది. మీరు 18 తేది సమ్మె చేయడంగూడా సముచితమైనదే. అయితే శాంతియుతంగా, మర్యాదగా సమ్మెచేయాలి. కాంగ్రెస్ మంత్రులనుగాని, విద్యాలయాధికార్లనుగాని అవమానించగూడదు. యిదిమాత్రం మీరు గుర్తించుకోవాలి" అని అన్నారు.



డోంగ్రేగారి
బాలామృతము
బలహీనమైన బిడ్డలకు
పుష్టియున్ను బలమున్ను
ఆరోగ్యము నిచ్చును.

యోగరత్నాకరము
ప్రథమ ద్వితీయ సంపుటములు 13—0—0
(ఖర్చులు ప్రత్యేకము)
గ్రంథములు దొరకుచోటు:
పండిత యేటూరు శ్రీనివాసాచార్యులుగారు
ఆరోగ్యభవనం—దండువారివీధి, నెల్లూరు.
డాక్టర్ కింభంమెట్టు విష్ణువర్ధనరావుగారు,
గవర్నరుపేట బెజవాడ లోను.

ఈశ్వర
రత్నపురుషలేహ్యం
ఆంధ్రదేశ
మునందు మొదటినుండియు
ప్రసిద్ధికెక్కినది.
ఈశ్వర ఫార్మసీ, రాజమండ్రి

ప్రమేహభాస్కర (రిజిస్టరు)
సమస్త మూత్ర వ్యాధులు, మేహపోటులు, గ్రంథులు, వ్రణములు, శరీరమేహము, ప్రారంభకుష్ఠు మున్నగు వ్యాధులను హరించుటలో సత్రాయుధము. గుణహీనమని రుజువుచేయువారికి రు 100/లు బహుమానము. మారేట లాగు ఉచితముగాపంపబడును. వెల (1నెం) 120 మా. రు 8—0—0 లు పోస్టుఖర్చులు వగైరా ప్రత్యేకము.
అడ్రస్:—విశ్వనాథ ఆయుర్వేద వైద్యశాల, ఒంగోలు.

సౌత్ఇండియా కోఆపరేటివ్
ఇన్సూరెన్సుసొసైటీ లిమిటెడ్.
హెడ్డాఫీసు — మద్రాసు.
ఇది పాలసీదారుల సంస్థ:
లాభములన్నియు పాలసీదారులవే.
ప్రత్యేకముగ లాభములు తీసికొను వాటాదారు లిందులేరు.
గూడూరు - కోవూరు - కందుకూరు - కనిగిరి - పొదిలి - దర్శి తాలూకాల్లో
ఆకర్షణీయమగు పద్ధతులపై స్పెషల్ యేజంట్లు కావలెను.
వివరములకు:-
వి. వెంకటాచలం,
కార్యదర్శి — పోస్టుబాక్సు 182, మద్రాసు.

పి. చెంచురామయ్య ప్రకటన

నేను, మాతండ్రి, నాతమ్ములు, సుమారు 15 సంగ లుగా వేరువేరుగా వుంటున్నాము. మాతండ్రిగారిఆస్తి మాకేమీ సంక్రమింపచేయలేదు. యిప్పుడు నాకుండు ఆస్తియావత్తు నాస్వార్జితమేను.

నా పెద్దకుమారుడు పి. సుబ్రంహ్మణ్యం, ట్రంకు రోడ్డులో పరమేశ్వరి ప్యాన్సిమార్టు పెట్టు కొని యుండి, డాకీలుపడి, అంగడినిలిపివేసినాడు. బాగు పడతాడేమోనని నేను కొంత డబ్బుగూడా యిచ్చినాను లాభంలేకపోయింది. తర్వాత నాతాలూకు 7½ పవ రల పతకంతోకూడిన బంగారు గొలుసునుగూడ అపహరించి పరారిఅయినాడు.

కావున అతనుచేయు ఋణాలకు నేనుగాని, నా యాస్తిగాని బాధ్యులు కాజాలదని యిందుమూల ముగా తెలుపుచున్నాను.

109, తిప్పరాజావీధి } పోట్లూరు చెంచురామయ్య
నెల్లూరు.

నెల్లూరు జిల్లా కోర్టులో.

A. S. No. 319 of 46

Kanigiri O. S. No. 667 of 44

దుగ్గినేని వెంకట్రామయ్య వాది అపిలాంట్సు.

1. దుగ్గినేని వెంకటస్వామి } రెస్పాండెంట్లు.
2. ఆ నరసయ్య

యీ నెంబర్ను అపిల్యాంట్లు రెస్పాండెంట్లు అగు వైవారిమీద అపీలు దాఖలుచేసియున్నారు. సదరు అపీలు నోటీసు నిమిత్తం తే 31—10—46 దికి వాయిదావేసియున్నారు. గనుక ఆక్షేపణలు వున్న యెడల ఖద్దునగాని లేక వకీలుద్వారాగాని 10 గంకు హాజరై ఆక్షేపణలు తెల్పుకొనవలసినదిగా యిందు మూలముగా తెలుపబడమైనది.

పి. రామస్వామయ్య
అపిల్యాంట్లు అడ్వకేట్.

కావలి డి. ము. కోర్టులో.

అసలు 13/1932. ఇ. పి. 202/46.

వాదులు: గడ్డం లక్ష్మమ్మ వగైరాలు.
ప్రతివాద్లు: 2 దేవరపల్లి రామచంద్రారెడ్డి
సాకిన జలదంకి, కావలితాలూకా.

యీ నెంబరున వాదులు డిక్రిని అమలు జరుపను నిన్ని నిన్నుఅరెస్టు చేయించమనిన్ని ఇ. పి. దాఖలు చేసినారు. నీకు నోటీసుకుగాను తే 1—11—46 ది వాయిదా వేయబడియున్నది. నీకుగల ఆక్షేపణలు వాయిదారోజు పగలు 10 గంట్లలకు హాజరయి తెలుపుకోవలసినది. లేనియెడల నీపరోక్షమందు తీర్మానించబడును.

ఒంగోలు క్రిష్ణరావు, వాదులవకీలు

ప్రకటన

కోవూరు తా॥ వూటుకూరు మజరా కందరపాలెంలో వుండే శివలంకి నారాయణశెట్టి కొమార్డు వెంకట సుబ్బయ్యకు తనకు వుండబడిన స్థిర ఆస్తిమీద యెవరుగాని అప్పుగాని, అడుమానంగాని యితర సంబంధమైనట్టి యేలాటి విక్రయములుగాని పెట్టు కొనకూడదు. అట్లా పెట్టుకున్నయెడల వారికి అయ్యే నష్టము వారే భరించుకోవలసినదిగా తెలియ పరచడమైనది. ఇట్లు

శివలంకి వెంకటసుబ్బయ్య భార్య సుబ్బమ్మ

నెల్లూరు జిల్లా జడ్జి కోర్టులో.

E. A. No. 97 of 46

O. S. No. 8 of 1941

ట్రాన్సుఫరువాది: పుచ్చలపల్లి సుందరరామిరెడ్డి.
ప్రతివాది: విస్సంరాజు సత్యనారాయణ, సాకిన
చిన గంజాం, గుంటూరుజిల్లా.

యీ నెంబరున అసలువాది వలన తాను పొంది యుండే యీనెంబరు డిక్రి ట్రాన్సుఫరును రికగ్నైజు చేయమని ట్రాన్సుఫరు వాది కోరియున్నందున, నీకు నోటీసు నిమిత్తం తే 11—11—46 దికి వాయిదా వేసియున్నారు. కాబట్టి సదరు తేది వుదయం 10 గంటలకు యీ కోర్టుకు హాజరై నీ ఆక్షేపణలు తెలుపుకోవేది.

అల్లాడి సుబ్రహ్మణ్యం, ట్రాన్సుఫరువాది ప్లీడరు.

సంవత్సర చందా రు 5—0—0
అర్థ సంవత్సరానికి 2—12—0

జమీన్‌రైతు

వ్యయ, కార్తీక శుద్ధపాడ్యమి.
25—10—46 :: శుక్రవారం.

బెంగాల్ కల్లోలం

"ఈకల్లోలాలు కేవలం రౌడీలు సాగిస్తున్నవే కావు. ఒక కేంద్రసంఘం ఆధ్వర్యాన అల్పసంఖ్యాకసంఘంపై అధికసంఖ్యాకసంఘం సాగిస్తున్నయుద్ధం. మంత్రివర్గం యొక్క ప్రేమాభిమానాలక్రింద వృద్ధిపొందుతూన్న సంస్థపేరుతోనే యీ యుద్ధం సాగించబడుచున్నది"

ఇవి కాంగ్రెస్ అధ్యక్షులు కృప్లానీతోపాటు కల్లోలప్రాంతాల స్వయంగా దర్శించివచ్చిన ప్రెస్ అడ్వయిజరి కమిటి ప్రతినిధి పల్కినమాటలు.

ఈఅరాచకం ప్రారంభమై 14 దినాలైనా యీనాటికి అదుపు అజ్ఞలోకి రాలేదంటే యిది కేవలం బెంగాల్ ప్రభుత్వపు చేతగానితనమన్నా కావాలె, లేదా వారి మద్దతుతోనన్నా యిది జరుగుచుండాలె. లేకుంటే యిన్నిదినాలు యీ అరాచకం సాగుతుందా?

కలకత్తా దురంతాలె మహా దారుణంగావున్నవంటే వాటికంటే యివి మహా దారుణకల్లోలాలుగా మారిపోయినవి. నిజంగా ప్రధానే అనుకొనివుంటే యే 24 ఘంటలలోనో యీ కల్లోలం అణగిపోయ్యేది. ఇంతటి ప్రమాద తరుణంలోగూడా ప్రత్యక్షంగా జీవించియున్న బ్రిటిష్‌ప్రతినిధి గవర్నరు చూస్తూ వూరుకోవడం పెద్దమనిషితనంకాదు. ఈ దురంతాలు వింటుంటే బెంగాలులో ప్రభుత్వమనేది అసలు వున్నదా అనిపిస్తుంది. పరిస్థితులబట్టి చూస్తుంటే ఏ దుండగీండ్రో చేస్తున్నదౌష్ట్య మనిపించడం లేదు. వెనకబలమైన మద్దతుతో ఒక మెజారిటీసంఘం, మైనారిటీ సంఘాన్ని అదృశ్యం చేయాలని చూస్తున్నట్టు కనిపిస్తుంది.

ఏదిఎట్లున్నా బెంగాల్ సుహ్రావర్ది ప్రభుత్వం అసమర్థతై ప్రజావిశ్వాసాన్ని పూర్తిగా గోల్పోయింది. కావున వైస్‌రాయ్ తక్షణం యీప్రభుత్వాన్నిరద్దుచేస్తూ, సత్వరచర్యగా యీకల్లోలప్రాంతాన్ని తన పర్యవేక్షణతో యీ అరాచకాన్ని అణచి అల్పసంఖ్యాకులకు రక్షణ యివ్వాలనసీ భారతదేశమంతా యేకకుటుంబంగా బెంగాల్‌అర్తులకు అవసర సహాయం చెయ్యాలనసీ కోరుచున్నాము.

వర్షము

ఈ కార్తిక మాసమున కుజ స్వాతి తృతీయ సంచారము; శుక్ర వక్రగతి -బుధ బుజగతి; శుక్రో దయము: మొదలగు వర్షయోగముల వలన 29-10-46 మొదలు 11-11-46 లోగాను, 4-11-46 మొదలు 15-11-46 లోగాను, 16-11-46 మొదలు 26 తేదిలోగాను, వర్షము సంభవించును

కొన్నిప్రతిబంధక యోగములవలన దేశమున సమవృష్టిగాని, లేక ఖండవృష్టిగాని సంభవించును

24-10-46. } స్వయంపాకుల వేంకటశేషశాస్త్రి
నెల్లూరు.

కాళహస్తి తా॥జ॥రైతు సభ.

పైసభా కార్యక్రమం యీ వారంలోగూడా ప్రచురించలేకపోయినాము. వచ్చేవారం ప్రకటించబడును.

—సంపాదకుడు.

సమాలోచనము. * *

నవకాళి దురంతము

బెంగాల్ లీగ్‌మంత్రివర్గం అల్లరుల అణచలేకపోయిన ఎవ్వరో అణచివేసియుండును - అన్న గాంధీజీ వాక్యంలో ఎంతోభావం ఇమిడియున్నది. 10 తేదినాడు ప్రారంభమైన అరాచకము నవకాళిలో 500, తిప్పెరలో 400 చ మైళ్ళకు వ్యాపించిపోతున్నది. జిల్లాఅధికారులు కదలుటలేదు. ఘోరాలను నిలబడే చూస్తున్నారు. ప్రధాని సుహ్రావర్ది ఆకాశయానంతో కన్నీళ్ళు తుడువదలచుకొన్నారు. గవర్నర్ బర్రోన్ వీటికి ప్రక్కతాళం వేస్తున్నారు. దేశంలో రక్తవర్షంకురిసి, అగ్నికి ఆహుతి అయిపోతుంటే, దుండగీండ్రు అరాచకాన్ని వ్యాపింపచేసి, చంపి, కాల్చి, ఛీంచెరచి, అపహరించుకొనిపోతుంటే 15 దినాల తదనంతరంగూడ ప్రభుత్వం కదలటంలేదు. గవర్నరు - ప్రధాని డార్జిలింగులో పళువలు అరగిస్తున్నారు. రక్షించండని ఎవరు లేరట! అది వైరాన్యప్రభుత్వం కాకతప్పతుందా! ప్రజారక్షణ, శాంతిస్థాపన - మైనారిటీపోషణ ప్రభుత్వ ప్రథమకర్తవ్యాలు - వాటిని పాలించను ఉపేక్షించిన ప్రభుత్వము ఇంకా మనవిచ్చుట నాగరిక ప్రపంచము వినసంహించేరిగాదు.

రాష్ట్రాలు స్వతంత్రాలైనా, వైస్‌రాయి 102 సెక్షన్ క్రింద 'ఎమర్జంసి' ప్రకటించి లీగుమంత్రివర్గాన్ని తొలగించి పీడిత అభాగ్య వంగరాష్ట్రానికి శాంతిభిక్ష పెట్టవలసివున్నది. బర్రోన్‌ను మరలా ఇంగ్లాండ్‌వైర్ వరకు పంపవలసివున్నది. కలకత్తా అల్లరుల విచారణ ముగియలేదు.

ఇంతలోనే యింతదారుణమా? అల్లరులనడిపేది బాధ్యతగల లీగువర్యులు! తోర్పడేది సరిహద్దురాష్ట్ర హంతకులు! ఇందు నిందారోపణకు మరియొక విదారణ కావలయునా? నిన్నమొన్న ఉరితీయబడిన నాజీరాక్షసులు యింతకంటే ఘోరాలనెరపిరుంపురా?

గవర్నర్ బర్రోన్ నిజం ఇంకా తెలియరాలేదు అని పార్లమెంటుకు నివేదించుకొనివుంటే పెద్దమనిషి మర్యాదగావుండేది. కాని వార్తలు రాలేదంటూనే మూడులంచెలకుపైన హత్యలు మించలేదనడం బెంగాలుకు ఎంత అపచారమో చూడండి.

ఇందు కొందరు సీదులు ఆత్మరక్షణలో చూపిన శౌర్యసాహసాలు దివ్యదృశ్యాలు. పూర్వ రాజపుత్రస్త్రీ చేసిన సాహసాలు మరల దీపిస్తున్నవి.

ఇట్లుంటిగూడ ఇంతవరకు ఒక్క లీగునాయకుడుగూడ యీ దురంతముల గర్హించకపోవుట గమనార్హము. పైపెచ్చు ఇంటెరిం గవర్మెంటులోచేరనున్న ఒక సభ్యుడుచూడు పాకిస్తాను ఇక ఎట్లరాదో అని అంటున్నారు! కాని బెదిరించి, తెరినగంగా యితర జాతులున్న పంజాబ్, బెంగాల్‌లో ఎట్లు పాకిస్తాను స్థాపించగలరు? పాలకులనుబట్టేగదా పంజాబ్ సిందులలో అల్లరులు రేగకపోవుట! పాకిస్తాను రుచిముందేచూపి లీగు తన పాకిస్తాను వాదానికి అసలు బలాన్నే పోగొట్టుకొన్నది. ఇక పాకిస్తాను వచ్చిన ఆ నరకమెట్లుండును. ఇతర రాష్ట్రాలు ముస్లింలను రక్షించినమాత్రం యీ రాష్ట్రాలు హిందువులను రక్షించను నేర్చుకొనవలదా? హిందువులు గుర్తించవలసిన మహత్తర బాధ్యత ఒకటికలదు. కొన్ని వుదారమైన స్మృతులు. స్త్రీ బలత్కారంగాగాని, స్వయేచ్ఛతోగాని పరమతంలోకిపోయి కొంత కాలానికి తిరుగ మొదటి మతంలోనికి రాదలచుకొన్న గ్రహించమంటున్నవి. శుద్ధి సంఘటనల ప్రధమోద్దేశమే యిది. కాబట్టి బలత్కారంగా అన్యమతం స్వీకరించిన వారి పునఃప్రవేశమునకు సనాతనులు అడ్డుతగులకుందురుగాక, హిందువులు పెద్దమనస్సు చేసికొని వారికి స్వాగతమివ్వవలయును. లేకున్న హిందూత్వమే తరిగి పోగలదు.

కాంగ్రెస్ రాష్ట్రపతి కృపలానీ తిరిగిచూచి సర్వీణ్యులై పోయినారు. అన్ని పక్షములవారు సహకారమునల్పి, ఆర్తుల రక్షించి, శాంతికీరతడాని, రససహాయంలో కుదలపరచేయవలసియున్నది.

సుహ్రావర్దీని తొలగించమనడం రాజకీయాలకు క్రొత్తగాదు. ఆయనను ఆక్షేపించుట పెద్దమనసు అనిపించుకోదుగాని, అవివేకమనిపించుకొంటుందని ఉపేక్షే యింత ముప్పుదెచ్చింది.

చట్ట ప్రకారం విశ్వాసరాహిత్య తీర్మానంతో కాంగ్రెసు మంత్రివర్గాన్ని తొలగించ యత్నించి విఫలమైంది. దేశ మతద్రోహులు వీటికి అండగా వుండినారు. ఇక గత్యంతరం 93 సెక్షనే! యీ తొలగింపును అన్ని పక్షాలు కోరుచున్నవి. ఈ వాంఛ ఏ ఒక్క పక్షానిదికాదు.

నెహ్రూజా పశ్చిమరాష్ట్ర యాత్ర.

పఠాను భూమిలో చిందిన మా ప్రతి రక్తకణము పఠాను పక్ష్యతకు మూలము కాగలదు. అని దుండగీండ్ర దెబ్బలకు జంకని పండితుడు ధీరంగా పలికి, తమ ఉన్నతపదవికి మెరుగుబెట్టినాడు. జవహర్‌లాల్ ప్రభుత్వఉపాధ్యక్షుడుగా, సహకార మనేకించి శాంతి సుహృద్భావదూతగా కొండప్రదేశాలకు పోయినారు.

సరిహద్దురాష్ట్రం పడమటి భాగంలోవున్న అనేక పఠానుతెగలు అమాయకులు అనాగరకులు. వారి ఆరణ్యకప్రవృత్తిని చక్కచేయుటకు బదులు వారిని రెచ్చగొట్టుచున్నది బ్రిటిష్ అధికారం. ఈ ప్రాంతం గవర్నరుజనరల్‌క్రింద రాజకీయశాఖ పాలిస్తున్నది. నామకహా ఇది నెహ్రూ అధికారంలో వున్నప్పటికీ తెల్లవారి ప్రత్యేక రహస్య అధికారం క్రింద పాలింపబడుతున్నది. ఇష్టంవచ్చిన ధనం వెచ్చించినా లెక్కలేదు. వీరు ఎవరికిని బాధ్యతవహించరు. లంచాలతో కొందరిని లోబరచుకొని జాతిని హింసిస్తున్నారు. ఈ జాతులకు దోపిడి కొల్ల ప్రియూ లేగాని వారికి యిన్ని దినాలకైనా ఋజుమార్గం నేర్పలేరా! శాంతిసమయాలలో అమానుషంగా విమానాలపైనుండి బాంబువేసింది యీ ఒక్క అభాగ్యదేశాన్ని మాత్రమే! ఈ ప్రాంతాలు సహజ ప్రజాపాలన క్రిందకు వచ్చినచో పొలిటికల్ డిపార్టుమెంటుకు లాభంలేదు. కాబట్టే వారు పేరుక్రోవ త్రొక్కినారు యీ సందర్భంలో.

కొండజాతులవారి మధ్య ప్రచారమునకు గఫూరు ఖానుపక్షీయులకు అవకాశం యివ్వలేదు. నాయకులు ఇపీకీరు లోటివాండ్లు కాంగ్రెసుకు స్వాగత మంపినారు. ఈ ప్రాంతాలు కాంగ్రెసు ప్రాబల్యం క్రిందకు వచ్చిన లీగు అచోట నామరూపాలు లేకుండా పోతుంది. కాబట్టి పొలిటికల్ డిపార్టుమెంటు-లీగుం చేతులు గలిపి నెహ్రూ రాకలో అల్లరులు జరిపినది. లీగు ప్రచారం బాగా సాగవిచ్చినారు. ఇంటిరిం ప్రభుత్వం ఏర్పడకముందే బాంబువేసి హిందూ ప్రభుత్వం బాంబువేసింది. అని అపత్యం వ్యాపింపజేసినవి లీగు పొలిటికల్ డిపార్టుమెంటు. మూఢులు ఇదీ నమ్మినారు. నెహ్రూ వందారంనాటికే లీగు ప్రభుత్వంలో చేరితే ఇంకా హిందూ ప్రభుత్వం అని మూక కేకలు వేయుటంవల్ల యిదంతా నేర్పినపాఠమే గ్రామఫోను రికార్డువేసినారు. లంచందిన్నవారు అని ప్రస్ఫుటంగా తేలిపోతున్నది.

ఒకచోట మీకు స్వరాజ్యం యిస్తున్నామంటూ అన్నికాళ్ళు అప్పగించవల్సే వుంది యీపొలిటికల్ శాఖచేత యిట్లు నెత్తురు కండ్లజూడనిచ్చుట ఇంగ్లీసు రాజనీతికే తగివున్నది. ప్రస్తుతం యిదే ఒక క్లిష్ట సమస్య రూపాన్ని తాల్చవచ్చును. సరిహద్దురాష్ట్ర గవర్నర్ వైస్రాయి నెహ్రూనువారించినారంటే-బరుగరొమ్మె కథ వారికి తెలుసునసుకోవలవించేనా? లనచో ఇంటరింగవర్మెంటు పైన్ ప్రెసిడెంటు అని కారణమేమి?

కూలికి తేరలేని, నేర్చుకొన్న పలుకులు కూసి, అధికారులపదులనే అల్లరులచేసి అరెస్టులేక వెడలిపోయిన పొలిటికల్ డిపార్టుమెంటు బానిసలు - లీగు కాపేదారులుగాక, అధికసంఖ్యాకులు, వారినాయకులు రాలతెగలు నెహ్రూరాయబారానికి స్వాగతమిచ్చి దూతం ఆదరించినారు. కొందరు సత్యాన్ని బయట పెట్టినారు. ఈవిషయం ఆశాజం. ముందుముందు రాయబారాలు సఫలమగుటకు యిదేసూచన.

లీగుదౌష్ట్యాన్ని ఎదుర్కొనను పాలివుండిగూడ ఖుదాయ్ కిద్‌మత్‌గారులు శాంతిసైనికులుగా ప్రవర్తించుట కాంగ్రెసు గఫూర్‌ఖానుల కీర్తిని యినుమడింపజేసింది. దుర్బలుని శాంతికంటే మహాబలుని శాంతి దైవతుల్యము. కొట్టదలచుకొనిన వేంతరలిని పంపు

—కొరప రేంప పేటలో,

నెల్లూరు ముచ్చట్లు

జిల్లాబోర్డు సెలెక్షను

నెల్లూరుజిల్లా కాంగ్రెసు కార్యవర్గంవారు యీక్రింది కార్యక్రమం ప్రకారం సంచరించి జి. బో. అభ్యర్థుల నిర్ణయించేరురు.

అక్టోబరు 24, 25 రెండు రోజులు కూరి డివిజను విచారణ—	కనిగిరిలో
26 నెల్లూరు డివిజను 27 కావలి డివిజను 28 గూడూరు డివిజను	నెల్లూరులో

29 తేది జిల్లాకాంగ్రెసు కమిటీచే తుదినిర్ణయం. నవంబరు 2 తేది రాష్ట్రసంఘమునకు అపీళ్ల కడపటి తేది. 3-11-46 రాష్ట్రసంఘంవారిచే అపీళ్ల విచారణ నెల్లూరులో జరుగును.

* * *

రామకృష్ణారెడ్డిపక్షము. గోపాలరెడ్డిగారి పక్షం కలిసి పనిచేయుటనుగూర్చి ఇరువురూ 23 తేదికలిసి సంప్రదించుకొనిరి. ఇరువురిమధ్య కొన్ని సుహృద్భావ సూచనలు జరుగబడెను. 28 తేది వివరం తెలియగలదని ఊహ. జిల్లా క్షేమదృష్ట్యా యిరువురు ఏకీభవించుట నపేక్షించుగాక.

యల్లాయపాళెంలో

వందిపాటి సుబ్బరామిరెడ్డిగారి కుమార్తె వివాహం 11 తేది జరిగింది. దీనిమీద అధికారులకేమో అర్జీ పోయినట్లుంది. అందుమీద ఒకసర్కిలు, ముగ్గురు సబ్‌యిన్‌స్పెక్టర్లు, పోలీసుదళముతోవచ్చి ముట్టడించారు. నిల్వవున్న ధాన్యమంతా కొల్తవేశారు. కాని యిందులో యేమి తేలినట్టులేదు.

నెలాఖరువరకు రైతులమ్ముదానికి ప్రభుత్వం అధికారం యిచ్చియున్నప్పుడు యీమధ్యలో పోలీసులు ప్రవేశించి ధాన్యం విషయంలో దూర్‌జార్ చేయుటాకి అసలు అధికారంవుందా. యెక్కువ ధాన్యం ఉన్నట్టుకూడా కనిపించలేదే. ఏది యెట్లున్నా పెళ్ళిళ్ళ భోజనాల విషయంలో మాత్రం ముమ్ముందు జాగ్రతగా వుండడం అవసరమని, యిలాంటి సందర్భంవల్ల తెలుస్తుంది.

అల్పా - మంచిపనిగాదు

ఒక పెదరెడ్డిగారి అబ్బాయి, మరొక పెద్దరెడ్డి గారి అమ్మాయి వివాహం చేసికోదలచడం, అబ్బాయి, అమ్మాయితల్లిదండ్రికి వివాహాని కనుమతించమని కబురంపడం. అమ్మాయి తండ్రి కుపితుడై అబ్బాయిని పిలిపించి పాదరక్ష ప్రయోగం చేయడం జరిగినట్టు వింటున్నాము. ఇది చాలా గర్హింపదగిన విషయం. ఇరువురూ వివాహానికి సమవుద్దేశం. చేసికోదగినవారు. ఇరువురూ యిష్టపడేయెడల వరకట్నాలతో అవసరం లేకుండానే సాఫీగా జరిగిపోయేది. తలిదండ్రులు అడ్డుపెట్టాలిసిన అవసరంగూడా కనిపించలేదు. పోనీండి పెళ్ళికుమార్తెతండ్రికి యిదిసరి పడకపోతే సౌమ్యంగా పకుడుబాటు చెయ్యాలిగాని యీ విధంగా దౌర్జన్యపూరిచ్చ చేయడం హర్షింపదగిందిగాదు.

శేఖరయ్య స్మారకం

బుచ్చి రెడ్డిపాలెం చంద్రశేఖరరెడ్డిగారి స్మారకనిధి విషయంలో తదియ్యజులు రామచంద్రారెడ్డిగారు తమ చందా వేయుటలో వెనుక ముందాడినట్లు మేమువ్రాసి సందున రెడ్డిగారు కొంత బాధపడ్డట్లు వింటున్నాము. అందులో మా అభిప్రాయం కేవలం అజాతశత్రువు శేఖరయ్య కోసరమేగాక ఆ వూరికి ఆ ప్రాంతానికి గూడా ముఖ్యఅవసరమైన ఒక హాస్టలు నిర్మాణానికి మే 40 వేలో కావలసియుండగా ఆ గ్రామంలో ముఖ్యులైన పెద్దలు యెక్కువ ఉదారం చూపించడం అవసరమనే మా అభిప్రాయం. విజానికి అటు బొడ్లు కుటుంబం యిటు మేనకూరు, బెజవాడల కుటుంబం. కలసి 10, 15 వేల రూపాయలైనా యివ్వలేకపోతే ఆ కార్యం సాగటం దుర్లభం. కావున రెడ్డిగారు తమ స్వంతముగానే గాక కుటుంబం ద్వారానైనా యెక్కువ ఉదారం చూపడం అతవిధాల మంచిదని. గ్రామాభ్యుదయ సూచకమని. పక్షభేదరహిత కృషియని మా యభిప్రాయము. ఏమైనాకమిటీవారు అలస్యంచేయక భవనపాత్రను సాగించడం అత్యంతవసరం." అలస్యామృతం విషం".

అధికారవర్గం

రాపూరుతాసిల్దారు రత్నగిరిసాహెబుగారిని కందుకూరుకు మార్చారని. నెల్లూరు సబ్‌మేజిస్ట్రేటుగా కె. నారాయణరావు బి. ఎ. బి. యల్ గారిని నియమించారని. నెల్లూరు తాసిల్దారుగా మల్లికార్జునరావుగారిని. అసిస్టాంటు తాసిల్దారుగా సత్యనారాయణగారిని నియోగించారని. గణపతినాయుడుగారిని కందుకూరులో ఏదో స్పెషలుకేసు విచారణచేస్తూ వారికిబదులు స్పెషల్ ఎన్యుక్తాను మేజిస్ట్రేటుగా పెనుగొండ రంగారావుగారిని నియమించారని. అసిస్టాంటు సెటిల్‌మెంట్ ఆఫీసరు పి. సుందరరామయ్యగారిని గుంతకల్లుకున్నూ వారికి బదులు కృష్ణాజిల్లానుండి ఎ. సత్యనారాయణరావుగారిని వేశారనీ వారింకా రానందున హెడ్‌గుమాస్తాగారేఆపనిచూస్తున్నారనీతెలుస్తున్నది.

* * *

రాపూరునుండి ఆయనస్పెషలుగూడ కందుకూరుకు పోతుందా ఖర్మంగాలి.

* * *

13 తేది సౌకాశిలోగాడు నారాయణరెడ్డిపేటవద్ద ఒక రెడ్డిగారి నాయకత్వంలో పెద్దగ్యాంగుచేరి వస్తుండిన మైపాడు బస్సును అడ్డగించి కండక్టరునులాగి చెట్టుకు కట్టికొట్టారట. డ్రైవరుకుగూడ తగిలాయి. విషయం రాజీకి వస్తున్నందుకు సంతోషమే కాని యింత రౌడీజమా?

పిక్‌ప్యాకెట్.

17 తేదిరాత్రి వెంకటగిరి జమీన్ రైతునాయకుడు. సాటిలేటి వెంకటస్వామిరెడ్డి నెల్లూరు రాయజీపేటలో కె. యల్. నారాయణరావుగారి సంచిలో పడుకొని వుండే ఒక గడియారము (బంగారు గొలుసుతోటి) పాకెట్ జైలీ, అందులో 120 రూపాయలు (నోట్లు). కండక్టరు, రైలెట్ పాకెట్, పెన్, షర్టు 500 లు విలువగల వస్తువులు ఎవరో కొట్టేశారు.

ఈ లాటివి నిరాటంకంగా ప్రతిదినం సూళూరుపేట రైల్వేస్టేషను మొదలుకొని కావలి రైల్వేస్టేషను వరకు జరుగుతున్నవి. నెల్లూరు రైలుస్టేషనులో పిక్‌పాకెట్ జరిగిన సంగతి కనుక్కోని ఫోగొట్టుకున్నవారు నెంకు ముప్పైమార్లయినా రైలు కదిలాక గొలుసులాగుతున్నారు అసలు పిక్‌పాకెట్ జరగని దినమేలేదు. కాని పట్టుకున్న కేసు ఒకటి గూడా లేనేలేదు కదా!

స్థానిక సంస్థల ఎన్నికలు.

నెల్లూరు మున్సిపాలిటీ జిల్లాబోర్డులకు ప్రభుత్వంవారు యెన్నికవివరాలు క్రిందిప్రకారం నిర్ణయించారు

		మున్సిపాల్టీ	జిల్లాబోర్డు
నామినేషను	నవంబరు	11	13
నిజర జాబితా	..	14	20
అపీలు లేకుండే	..	18	25
అపీలుంటే	..	22	28
పోలింగు	డిసెంబరు	18	21
ఓట్లులెక్కించుట	..	20	23

జూబిలాస్పత్రి సుగుణమ్మ.

డాక్టరమ్మా! రోగుల మగవాడు రాలేదని తమకు రోషమెందుకు!

అవి - ఇవి

యల్లాయపాళెంలో వందితారాద్యులసాంబమూర్తి గారి కాళిదాను హరికథను విన్నాము. వాక్శుద్ధి అయినఘటం. శారీరసంపత్తు. సమయస్ఫూర్తి, ఆకర్షణశక్తి యివన్నీవున్నవి. కాని ఒక్క చదువుకొన్న వ్యక్తిగూడ ఆకథవిన్న సావానలోలేదంటే మన రెడ్డి యువకుల రసజ్ఞతకు దుఃఖపడాలనో సంతోషించాలనో తోచకున్నది. ఇదే ఉత్తరాదికి మనకూ వున్న తేడా. మనయువకులు సత్యప్రపంచంలో వెనుకబడం విచారకరం. చీట్లాటలోవున్న అభిరుచి సంగీత విషయంలో, సాహిత్య ప్రసక్తిలో, రాజకీయ విజ్ఞానంలో లేకపోవడం సిగ్గుచేటు.

మరిన్నీ కురంగేశ్వరరావుగారిహరికథవింటుం దేలక్రి పారవశ్యం పుట్టిపడుతుంది. ఈ ఆరాధ్యసందితుని హరికథలో ఆరుచికనిపించదు. వేషభాషలుగూడ యిందుకు కారణమేమో!

రహస్యం: ఇకమీదట హరికథల్లో ఆ లంగోటి.

ఆ పలచటిదుకూలవస్త్రధారణం యివిరెండూ మరుగు పరిస్తే బాగుంటుందేమో.

* * *

అరసాల అబ్బిరెడ్డిగారి సామ్రాజ్యంలోచేరిన చెన్నవరప్పాడు యినాంగ్రామంలో రైతులనే అంగాలకు, ఇనాందారుపక్షంవారికి 23 తేది రైటింగు జరిగి దెబ్బలతో రైతులుకొందరాసుపత్రిలోనున్నారని వార్త ఓ ప్రకాశంపంతులూ ఇనాంగ్రామాలబిల్ త్వరగా తీర్చవయ్యా.

* * *

ధాన్యం బ్లాక్‌మార్కెట్‌లో అమితంగా పోతున్నదని, ఆఫీసర్లు పట్టుకోని వదిలేస్తున్నారని పెద్దగోలగా వుంటున్నది.

* * *

22 తేది టపునంత సౌకాశీ దురంతాల సందర్భంలో సంపూర్ణ హరటాలు జరిగింది. ఆసాయంత్రం బ్రహ్మాండమైన సమావేశంలో హారికుడు, పైడా, కె. దా. నారం, ఆదినారాయణరెడ్డి ప్రభృతులు మాట్లాడారు. బాధితులసహాయార్థం చాలామంది చందాలు వేశారు.

* * *

20 తేది యు. బి. యస్. మైసారుబస్ తనట్రిప్ మానుకొని బిట్రగుంట క్రికెట్‌మేచ్‌కి పోయిందే - ప్యాసింజర్ల సంగతి ఆలోచించవద్దులేదా!

రెడ్‌క్రాస్ రాజుపాళెంకుసంరక్షణాలయం

దీన్ని గతసంవత్సరం విజయదశమినాడు ప్రారంభించారు. ఈలోపుగ తృప్తికరమైన అభివృద్ధి చెందింది. దీనికి దిట్టమైన భవనమేర్పడింది. వంటశాల ఒకటేగూడ. బిడ్డలకు పాలిన్నిపాలు. బంపీసులకు కాడ్‌లివర్‌ఆయిల్, బిళ్ళమాత్రలు, హార్లిక్సు వగైరాలున్ను, గుడ్డలు, యిస్తున్నారు. లామెండరు దాష్యం మున్నగువారు చూచి ప్రశంసించారు. వి వి. సుబ్బయ్య ఒక పెద్దగదిని కట్టించారు. బీద స్త్రీల నౌకర్లకు యీ సంఘం సహాయపడుతున్నది.

ఈసంఘం బ్రాంచి కావలిలో బీదలకు ఎక్కువ సహాయపడుతున్నది. ఈసంఘానికి చేయూతనిచ్చిన వారికి కృతజ్ఞత. —అభిమాని.

చిత్రజగత్

త్యాగయ్య

కమ్మటి మధుర గానంలో విరిసమైన రామనామామృతపాయి, భక్తానంద పరవశోన్మాది "త్యాగయ్య" 20 తేది స్క్రీనుమీద ముందుగా దర్శనమిచ్చాడు సుహృదుల ఆశీర్వాదం. ఆశించినట్లే చక్కగా వున్నదని మిత్రులమాట. శుభం భవతి.

6 గురు మరాఠీలకు సత్కారం

సెప్టెంబరు 21 తేది బెజవాడలో 8 గ్గురు మరాఠీల శతదినోత్సవం అఖండంగా జరిగింది. ఈసందర్భంలో పూర్ణపిక్చర్సువారు - ఫియేటరువాడుకరిని బలరామయ్యగారిని, ఒకపేద్ద గొప్ప వెండికప్పుతోను, వారి ఉపకరణాలను వెండికప్పులతోను సత్కరించిరి. ఈ సంతోష సమయంలో ముఖ్యపాత్రధారులు కన్నాంబ, సుబ్బారావు, నాగేశ్వరరావు, గాదేపల్లి రామయ్య, శివరావు, నారాయణరావుగార్లకు గూడా 6 వెండి కప్పుల బహూకరణం జరిగింది.

సమాలోచన - కొరవ

గతిగిన రెడ్‌షర్టులకు - అధికారం చేతులోగలిగిన బీరపఠాని ప్రభుని డాక్టరు ఖాన్‌సాహెబుకు ఆదెంత పని. నెత్తురుగాయాలు చూదిగూడ కాంతంసహించిన ఖాన్‌సోదరులు పశ్చిమంలో దారుల అంతఃకలహాన్ని తలపెత్తకుండా చేసినారు. ప్రేరణలోచూపిన యీ సహనము అపూర్వము. బీరపఠానులు, నిజమైన శాంతివైపుకు లభిపించుకున్నారు.

నైహాగా - గఫూర్‌ఖాన్ రక్తాలు గంగాయమునల వలె పారి పశ్చిమహామిలో హిందూ - ముస్లింసఖ్యతకు గట్టిగా గారచేసివేసినది. వారి త్యాగ రక్తబిందువు ఒక్కొక్కటి ఒక్కొక్క మహత్తర జాతీయశక్తిని ఉద్భవింపజేసి దేశాన్ని రక్షించునుగాక!

కడపటి వార్తలు.

తూర్పుబెంగాల్ కల్లోలాన్ని చెర్చగొట్టిన మాజీ అసెంబ్లీ సభ్యుని 22 సాయంత్రం అరెస్టు చేశారట.

ఆంధ్రదేశమంతటా 25-10-46

అఖండ విడుదల

శ్రీ రేణుకావారి

నాగయ్య నటించిన ★

త్యాగయ్య

తెలుగు.

బెజవాడ	—	శ్రీలక్ష్మి
గుంటూరు	—	న్యూసిటీ
రాజమండ్రి	—	మినర్వా
కాకినాడ	—	మెజెస్టిక్
విశాఖపట్నం	—	పూర్ణ
విజయనగరం	—	పూర్ణ

సంగీతయోగం నాదబ్రహ్మాన్ని సాధించిన గాయక శిఖామణి దివ్యగాథ.

"ఉత్తమకళాసృష్టి" ఇది పత్రికల ప్రజల ఏకైకాభిప్రాయం. సినీమా కాలక్షేపానికి ఆఖరుమెట్టు.

నిర్మాతలు

శ్రీ రేణుకా ఫిలిమ్సు లిమిటెడ్, టి. నగర్ — మదరాసు.


రిలీజ్ — పూర్ణాపిక్చర్సు — బెజవాడ

9500 కేసులు నయమయినవి.

టాన్సినాల్
TONSINOL
గొంతుకండలకు కత్తికోతలేని మందు.
40 రోజులకు రు 9 లు. 20 రోజులకు రు 5 లు.

నాష్ట్రినాల్
NOSTRINOL
ముక్కుకండలకు, తలనొప్పికి వాసనతెలియకుండుట, వీటికి ఆపరేషన్ లేని మందు.
పెద్దబుడ్డి రు 4-8-0, చిన్నబుడ్డి రు 2-8-0.

వి. పి. చార్జి రు 0—14—0 లు. అన్ని మందులషాపుల్లో దొరకును.
కష్టతరమైన కేసులలో మా టాన్సిల్సు స్పెషలిస్టు డాక్టర్ డి. అప్పారావు L.I.M. గారి సలహాపొందండి,
టాన్సినాల్ లేబరేటరి, 59 గోవిందప్పనాయకన్‌వీధి - మద్రాసు.



బిటా కేఫిన్
తలనొప్పి మాత్రలు
అన్ని నొప్పులను, జ్వరములను కుదుర్చును.
తలనొప్పి, పంటినొప్పి, కాళ్లనొప్పి, నిద్ర లేకుండుట, కీళ్లనొప్పులు, మలేరియా, స్త్రీల బహిష్టునొప్పులు, అలసట, వగైరా అన్నిటికి గ్యారంటీగా పనిచేయును. వాడుకొను విధము పొట్లములో నుండును.
పొట్లం 3 మాత్రలు 1 అణా.



బిటాలాక్స్
(చాకులెట్టు భేదిమాత్రలు)
సుఖవిరేచ నౌషధము
ఇది చాక్‌లెట్ భేదిమాత్రలు. సుఖవిరేచనము కలిగించి మలబద్దమును పోగొట్టి మంచి జీర్ణశక్తి నిచ్చును.
పొ ట్లం2 బిళ్లలు | అణా.
అన్నిచోట్ల దొరకును.
తయారుచేయువారు
BOMBAY TABLET MFG. CO.,
P. O. Box 2092, BOMBAY.

కామినియా నూనె (రిజిష్టర్డు)
శిరోజములకు మెదడుకు అద్భుతమైన శాస్త్రోక్తమగు తలనూనె.



వెంట్రుకలు రాలిపోవుటను నివారించును. తలను, మెదడును చల్లపరచి, వెంట్రుకల మొదళ్లను గట్టిపరచును. శిరోజములకు అందమును కాంతిని కలిగించి సుగంధ పరిమళము వలన మనమునకు సౌఖ్యమొసంగి తృప్తిపరచును.

ఓటో దిల్ బహార్ (రిజిష్టర్డు)



ఆకర్షణీయమును ప్రజానురంజకమునగు ఈ వాసనద్రవ్యమును వాడుకొని మీరును మీ సహవాసులును ఆనందమునొందుడు.
సువాసన నొసగుటయందు అసమాన ప్రఖ్యాతిని చిరకాలమునుండి గడించియున్న యీవాసన ద్రవ్యమును కొన్నిబొట్లు మీ చేరుమాలపై చల్లుకొనినచో చుట్టు ప్రక్కలనెల్ల ఘుమ ఘుమ మనోహర వాసనను వెదజల్లును.
శుభ్రమైన, అత్యుత్తమమైన సబ్బులు.
Agents:— Anglo-Indian Drug & Chemical Co. BOMBAY 2.

జీవమిత్ర సీసా 1-కి రు. 1—8—0
...మైన యింద్రియమును గట్టిపర్చి బలము - వీర్యవృద్ధి సంభోగశక్తి నిచ్చును.
యస్. వి. శాస్త్రి అండ్ కో.
ముప్పవరం, పెరిదేపిపోస్టు. (వయా) ఒంగోలు.

కుష్ఠు, బొల్లి
వగైరా మేహపర్పులు, పెగ, నవాయివ్యాధులకు, గ్యారంటీచికిత్స. క్యాటలాగు ఉచితము. జి. వి రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో., (రిజిష్టర్డు) గోపాలపురం, తూర్పుగోదావరిజిల్లా.

భారతదేశం - ఆఫ్ఘన్ దేశము.

అఫ్ఘన్ దేశపు మానమును కాపాడేనిమిత్తం ఇద్దరు రాయబారులను సంపుతానని గాంధీజీ అంటున్నారు. ఇంతకుముందే శాంతిదూత అబ్దుల్ గఫూర్‌ఖాన్ (సరిహద్దు గాంధి) అఫ్ఘన్‌దేశము వెళ్లి వచ్చినారు. తిరిగి అఫ్ఘన్ దేశము సరిహద్దులోవున్న వజీరిస్థానులోకి నెహ్రూతో కలిసి సరిహద్దుగాంధి పోయివస్తున్నారు. పై మూడువార్తలు పరస్పరము చాలాదగ్గర సంబంధము కలవని వేరుగా చెప్పనక్కరలేదు.

అఫ్ఘను దేశపు విదేశాంగనీతి మనకు చాల ముఖ్యమైన విషయము. ఆదేశము భారతదేశానికి సోవియట్ మధ్య ఆసియా ప్రాంతానికి మధ్యలోవున్నది.

ఇంతవరకు బ్రిటిష్ రష్యా రాజ్యాలకు మధ్య తన స్వేచ్ఛను కాపాడుకోటానికి యీ దేశము తంటాలు పడుచున్నది. యిక మీద ఈదేశము బ్రిటిష్ పక్షమవలంభించుచునా లేక బలవత్తరమైన రష్యా పక్షము అవలంభించవచ్చునా అను సమస్య నేడు తీవ్రతరమైంది. యిటీవల ఆఫ్ఘన్‌రాజ్య చరిత్రలో కొన్ని విషమసంఘటనలు జరిగినవి. ప్రధానమంత్రిగా వుండిన సర్దార్ హషిమ్‌ఖాన్ తొలగిపోయి సర్దార్ షామాముద్‌ఖాన్‌గాజీ ప్రధాని అయినారు. ఇదిరష్యాప్రేరణమని తెలిసినది.

రష్యా అఫ్ఘన్ సరిహద్దులవిషయమై కొంత గొడవలరిగిన విషయము అందరికి తెలిసినదే. ఆసందర్భమున రష్యనులు మాజీప్రధాని తొలగింపుకై చాల వత్తిడి చేసిరట.

క్రొత్త ప్రధానమంత్రిని రష్యన్‌రాయబారులు అమిత, గౌరవ, మర్యాదలతో చూస్తున్నారట. అమెరికా, బ్రిటిష్ విలేఖరులు ఆయనను సందర్శించి విషయములు తెలుసుకొంటున్నారు. ఇప్పటికి అక్కడి స్థితి యిట్లున్నదట. అమనుల్లా రాజుగానుండినపుడు నిర్మించిన గొప్పభవనములో అఫ్ఘన్ సివిల్‌సర్వీసు వుద్యోగులు పనిచేయుచున్నారు. లోగడ తొలగింపబడిన ప్రధానిగారి హయాములో అది ఆసాధ్యముగా నుండెనట. అమనుల్లాపేరు ఆయనకు కర్ణకఠోరముగానుండెనట. దేశములో పంటకాల్వలు, రస్తాలు, వంతెనలు నిర్మించుటకై గొప్ప అమెరికా యింజనీరింగ్ కంపెనీలకు కాంట్రాక్టు లియబడినవి. సోవియట్‌రష్యాను అనుసరించిన ఒక పంచవర్షప్రణాళిక అఫ్ఘన్‌దేశమునకు సిద్ధమైనది. త్వరలో దేశవ్యాప్త విద్యావిధానమొకటి అమలుజరుగనున్నది. అనేకమంది ఫ్రెంచిడాక్టర్లను, టీచర్లను కాబోలుకురప్పించి అక్కడి విశ్వవిద్యాలయమును, కళాశాలలను మరింత కట్టుదిట్టమైన పద్ధతిలో నడిపించేటందుకు ప్రయత్నం జరుగుచున్నది. యుద్ధసమయములో నిల్వవుంచిన సొమ్ముతో అఫ్ఘన్‌రాజ్యం ఈకార్యక్రమాన్ని కొనసాగించుచున్నది.

యుద్ధసమయములో మనచేత అధికారముండియుంటే ఎంతోసొమ్మునునిల్వచేస్తుము. ఎన్నోవిధాల దానిని అభివృద్ధికరమైన మార్గాలలో వినియోగించే వారము. కాని పరపీడనపుణ్యమాని మనకు మిగిలింది కరువు, కాటకము, కల్లోలము.

అఫ్ఘన్‌రాజ్యం స్వతంత్రదేశము. కాని దాని స్వేచ్ఛను అరికట్టి, స్వప్రయోజనార్థం దానిని జాగ్రత్తగా నెమ్మది నెమ్మదిగా తమకూటములో కలుపుకోవలెనని ఒకవంక బ్రిటన్, మరొకవంక రష్యా విశ్వప్రయత్నం చేస్తున్నవి. దానికివిరుగుడు మనచేతులో వున్నది.

అఫ్ఘన్ రష్యా సరిహద్దుగొడవలు. ఒకప్పుడు, ఇండియాలో అఫ్ఘన్‌రాజ్యముకొంత అన్యాయముగా కలిసిందని, దానిని తిరిగి అఫ్ఘన్‌రాజ్యము పొందవలెనని రష్యనులు ప్రచారంచేశారు. ముందు తమకురావలసిన ప్రాంతం తమకిచ్చివేయవలెనని, వత్తిడిచేసి దానిని పొందినారు.

మనకు అన్యాయంగా ఎవరిదేశము అపగించుకుంత అక్కరలేదు. లోపలివిషయములో కల్పజేసుకొని మనకు అడగనివలహాలను యివ్వవలసినపని ఎవరు పెట్టుకోకుండావుంటే మంచిది.

భారతదేశము అఫ్ఘన్‌రాజ్యంకలిసి, బ్రిటిష్ సామ్రాజ్యవాద కుచక్రమునకు లోనుగాక వర్తించిన యెడల, సోవియట్ ధూర్తవైఖరికి ఆస్కారముండదు. అవసరమూ లేదేమో.

—లోకసంచారి.

ఆంధ్రరాష్ట్ర జమీన్ రైతు మహాసభ తీర్మానాలు

ఎన్నికల ప్రణాళికలోని వాగ్దానం ప్రకారం జమీన్‌దారీరద్దు విషయమును గూర్చి చేసిన తీర్మానమునకు కేంద్ర కాంగ్రెసు కార్యవర్గమువారి సరిపందిస్తూ, మధ్యవర్తి పద్ధతిని రద్దుపరచేందుకు ఒక బిల్లు శాసనసభకింధిగా మద్రాసు ప్రభుత్వాన్ని కోరుతూ, జమీన్‌దార్లకు, జమీన్లు రద్దయినా ఎట్టి పరిహారము యివ్వనవసరములేదని, అధిక శిస్తులు, కోర్టు అప్పులు, అధిక బందాలు, బలాదాహాలదుస్థితి, అక్రమ పరిపాలన వగైరా కారణములవల్ల రైతులు చెల్లింపలేక శిస్తులు బకాయిపడివున్నారు కాబట్టి యిప్పటివరకూవుంటే అన్నివిధములైన బకాయీలను రద్దుచేయాలని, జమీన్‌దారీలను రద్దుచేయు కార్యక్రమం అమలుజరిగేలోపల ఆలస్యంగానుండా తాత్కాలికచట్టంద్వారానైనా జమీన్‌దార్ల పాలనను ఆయాకలెక్టర్లక్రింద వుంచి శిస్తులు 1802 శిస్తులు క్రమపరచి వసూలుచేయుట. ప్రత్యేక సిబ్బందినైనావుంచి చెరువులు వగైరాలను మరమ్మతు చేయించాలనిప్పుడైటు. గ్రామాదులలో పేర్కొన్న భూములు పశుగ్రాస ప్రదేశములు మొదలగువాటిని వారి అనుభవంపేర మార్చి ప్రత్యేక లాభములను పొందుటను ఒక శాసనముద్వారా అపవలెనని, గుండ్లకమ్మ మొదలగు ప్రాజెక్టుల నిర్మాణం వెన్వెంటనే ప్రారంభించాలని, పులిచింతల, సంగమేశ్వర ప్రాజెక్టులను నిర్మించాలని ప్రభుత్వాన్నికోరుతూ తీర్మానించిరి.

కార్యవర్గము.

శ్రీ నెల్లూరు వెంకట్రామానాయుడుగారు గౌరవాధ్యక్షులుగ. నాగినేని వెంకయ్యగారిని వర్కింగ్‌అధ్యక్షులుగ, పాకాల వెంకట్రామానాయుడు గారుపాధ్యక్షులుగ, రావిపాటి మహానందచౌదరిగారిని ప్రధాన కార్యదర్శిగ, అర్. వెంకటసుబ్బరావు, కుప్పిరెడ్డిగార్లను సంయుక్త కార్యదర్శులుగ, కురిచేటి కోటయ్య, గొట్టెపాటి వెంకటసుబ్బయ్య, దుక్కా సూర్యనారాయణరెడ్డి, రెబ్బాప్రగడ మందేశ్వరశర్మ, గిరా రాము నాయకులు, బొబ్బరపు వీరన్న, రాజగోపాలనాయుడు, కందేరి మునుస్వామినాయుడు, బి. వేణుగోపాలరెడ్డిగార్లుగలం నూతన కార్యవర్గాన్ని యెన్నుకున్నారు.

—మావిలేఖరి.

కాంగ్రెసు సేవాసంఘం

కాంగ్రెసు సేవాసంఘ సభ్యులుగా చేరగోరువారు యిదివరలో తమ రాజకీయజీవితాన్ని వివరిస్తూ దరఖాస్తులు ఫిర్కాలవారిగా యీనెల 25 తేదికోగా నా అడ్రసుకు (కురిచేడు) పంపాలి.

రాష్ట్రీ కాంగ్రెసు సంఘంచే నిర్ణయింపబడినవారు ఫిర్కాలలో పని మొదలెట్టాలి. వీరికి మొదటి మూడు నెలలు ఏమీ గౌరవ వేతనమివ్వరు. కాని తపాలాఖర్చులకు నెలకు రు 5 లు. యిస్తారు.

ఎలాటి జీతభత్యములు తీసుకొనకుండా శక్తికొలది కాంగ్రెసు సేవచేయువారు గౌరవ సభ్యులుగా చేరవచ్చును. వారు తమ కిచ్చవచ్చిన ప్రాంతాల్లో యిచ్చవచ్చిన కాంగ్రెసు కార్యక్రమంలో పాల్గొనవచ్చును. అశయాలు. ఆదర్శాల కరపత్రాలు యివ్వబడును. కాంగ్రెసు సేవకులంతా యీ సదవకాశాన్ని వినియోగించుకొన ప్రార్థించుచున్నాను.

రావిపాటి మహానంద,
ఆర్గనైజరు, నెల్లూరు, చిత్తూరు జిల్లాల సేవాసంఘం.

తెలుగు పాకిస్థాన్

గుంటూరునుండి అబ్దుల్ సలాం యం.యల్.ఏ. గారి అధ్వర్యాన తెలుగులో పాకిస్థాన్ అనే వార్తాపత్రిక వస్తుందట. కహబాన్ - ప్రాంతీయభాషను బలపరుస్తున్నందుకు ధన్యవాదములు.

పల్లెటూళ్లు

గ్రామకమిటీలు

దాంట్లో గ్రామకమిటీసభ్యుల బాధ్యతను గుర్తించటంలేదు. కాపిల్దారు దబాయించకుండా ఒకపేక చెక్కెరకో, ఒక మిల్లువంచకో పర్మిటు మొదాన పారేస్తే చాలనుకోనిపోతూ. కాపిల్దార్లు యొప్పటివలె నిరంకుశంగా ప్రవర్తించేందుకు అవకాశమిస్తున్నారు. అలాకాదు: గ్రామ కమిటీసభ్యులంతే కాపిల్దారుకు సలహాదార్లు. వారు, వీరు అందరూ కల్సికోని ప్రజా క్షేమమును చూస్తుండవలె. అందువల్లే గ్రామకమిటీ మెంబర్లు సర్వసోదరప్రేమను గన్పరచెడి విశాల హృదయులుగాను, స్వార్థరహితులుగాను వుండవలె. ఎన్నికలో ప్రజామోదంతో రావలెగాని పోటీ పెట్టి రావకూడదు. ఆపోటీలవల్ల గ్రామకక్షలు యేర్పడుతున్నవి. తలలు పగలకొట్టుకుంటున్నారు. ఇందుకేనా గ్రామకమిటీలు? ఈతలలు పగంగొట్టుకునే సభ్యులేనా ప్రజాక్షేమం చూడగలిగేది? ఒక్కమాట: గ్రామకమిటీ సభ్యత్వానికి ఎన్నికలో రాకుండా పోటీ చేయు ప్రతివారు స్వార్థులని ప్రజలు గట్టిగా నమ్మవలెను. అటువంటివారికి వోటివ్వకుడు.

బుచ్చిరెడ్డిపాలెము.

గాంధిజయంతి వుత్సవాల సందర్భంలో లెజవాడ రామచంద్రారెడ్డిగారు హిందీ సభాహా మనుగుతో స్టేజినెక్కారు. హృదయపరివర్తనమే అయితే సంతోషము. —అద్దరువాలా.

కావలి

గుడ్డలకోటా వచ్చినపుడల్లా ప్రతిఅంగడికివెళ్ళి నాకొక మల్లుతాను యివ్వవూ అని అడుగుతాడే-ఆకాకి గుడ్డలాయనెవరో తెలుసా! —రెడ్డి

* * *

ప్రకాశకుని పేరులేకుండా అన్నదాత మార్కుం డేయులుగారి లంచగొండి రాజ్యంలో అనాధప్రజల ఆక్రందన అను నోటీసు ప్రకటించారు. అలాంటిది చదివేదు బాగావిచారించాను. —వైశ్యసంఘం.

గోవాడ

30 తేదిన జాతీయ హిందీవిద్యాలయము వార్షికోత్సవం కాట్రగడ్డ గోపాలకృష్ణయ్యగారధ్యక్షతన జరిగింది. సభానంతరం అల్పాహార విందుగూడ. —లక్ష్మయ్య

గుండెమడకల

30 తేదిన 78 కాండ్ల యెడ్డుల రథంమీద గాంధిగారి ఉత్సవం మహా వైభవముగా జరిగింది.—రైతు

పెదవడ్లపూడి

రైతు కాంగ్రెస్ కమిటీ అధ్వర్యాన గాంధిజయంతి వుత్సవం వైభవంగా జరిగింది. —నారాయణమ్మ.

ఏలూరు

గాంధి జయంతిలో కార్మిక దినోత్సవంనాడు వాలంటీర్లు బారులుతీరి పురవీధులలో వుత్సవాలు జరిపిరి. ఉపన్యాసాలివ్వబడినవి. —నాగేశ్వరరావు.

రాపూరు

బస్సులకు బహాయిబ్బంది వడుతున్నారు. నెల్లూరునుండి మధ్యాహ్నం పోదలకూరుమీదుగా వచ్చే బస్ యెప్పుడూ బ్రేక్‌లో వుంటుంది. రాపూరు గూడూరుకు పోవలసిన శకండ్ ట్రిప్ టపాల్ బస్సు స్టాండులు చాలదని మాటకుముందు యెగ్గొడుతుంది యెంత అపోకర్యమో చూడండి.

* * *

గోశాలని గోవుల ఉద్ధరించను పెట్టాడు—పాలు పితుక్కోవడంతప్ప. మేతవేయడం తెలిసినట్టులేదు ఉద్ధారకులకు.

* * *

టపాల్ బస్ ప్రతిపూట్లోకిపోయిరావడం, బస్సుకు, ప్రయాణీకులకు తంకాయనొప్పి. రోడ్లోకి అందిస్తే పోదా?

* * *

లారీలకు పైలట్ పైన మనుషులనెక్కిస్తున్నారు. ఏనాటికైనా ప్రమాదం. చూస్తూ గమ్ముగపోతూన్నా వేమయ్యా.......!

* * *

తాలూకా కమిటీమీటింగు 19 తేది జరిగింది. ఏమేమి పనకార్యాలుచేశారో! మీపమలటుంచి—రౌడీ యేపూళ్ళకు గుడ్డలకోటాలింకా యివ్వలేదో కాస్త విచారిస్తురు. —ముసాఫిర్.

వరగలి

దార్లురుగాలూ! అదిదర్మాస్పత్రి. —పేదరోగి.

నల్లగొండ

మా గ్రామానగూడ గాంధిజయంతిని ఆనందంగా జరిపాము. —వెంకటయ్య.

నందిపాడు

పిర్కాలో కొందరు పంచాయతీబోర్డు ప్రెసిడెంటులు స్వీపర్లజీతములు కాజేస్తున్నారని వినికిడి. చెప్పుకోపోతే దబాయించే ఏ.పి.ఓ.లు యేంవిచారిస్తారు? —తీసేస్తారని భయపడే స్వీపరు.

శాఖవరం

27 తేదిన గాంధి జన్మదినోత్సవము గ్రామకాంగ్రెసు అధ్వర్యమున జరిగింది. —కార్యదర్శి.

మొగళ్లూరు

జ్వరమొచ్చినా చక్కెరను పేదలకివ్వడంలేదు. హేళనచేస్తారు. తరేన్లోర్సు! —మొహిద్దీన్.

పులివెందుల

గత 24 న బ్రహ్మాండమైన సభ జరిగింది. మద్యపాననిషేధము, ఆహారసమస్య మున్నగువాటిమీద గంభీరోపన్యాసాలు కురిశాయి. —రెడ్డి.

చల్లాయపాళెం

ఉన్న రైతులబడిని పీకేయించేదానికి శ్రోత్రియందారుగారు స్వంతంగా బడిని పెట్టించారు. ఇది పీకేయించినమరునాడే కొత్తబడి యెట్లాపోయిందో! రైతులకుతేనే మేలిదేనా? —బడిపిల్లోడు.

పేరాల

2 తేది పేరాల రైతుకూలీ కాంగ్రెస్‌ను స్థాపించారు. వడ్డె నాగేశ్వరరావు అధ్యక్షుడు. ఆసాది కృష్ణారెడ్డి కార్యదర్శి. —హూన్సేన్.

ఉదయగిరి

ప్రతిఫిర్కా హెడ్‌క్వార్టరుకో ఒక అగ్రికల్‌చరల్ డిపోనుపెట్టి వ్యవసాయ యినుప సామానులు విరివిగా సప్లయిచేస్తే బాగుంటుంది. —శేషయ్య.

కొడవలూరు

1 తేది గ్రామలార్డువారు ఆనిబిసెంటు జన్మదినోత్సవము జరిపి క్రొత్త మెంబర్ల నెన్నుకున్నారు. —శంకరం.

అల్లూరు.

పిర్కా గ్రామోద్యోగులసంఘం 5 తేదినజూడి గ్రామకమిటీల్లో, పంచాయతీకోర్టులు, బోర్డుల్లో గ్రామోద్యోగుల యెక్సఫిషియో మెంబర్లుగుండాలని. స్థానికసంస్థలు మున్నగువాటికి పోటీచేయనివ్వాలని. జీతాలు 50% పెంచాలని రివిన్యూమంత్రికి వినతిపత్రాన్ని పంపారు. —మల్యం.

సూళూరుపేట.

1936 లో స్థాపించబడిన హిందూ మస్లిం పఠనమందిరం 5 తేది పునరుద్ధరింపబడినది —ఒ. వి.

పాటూరుకొల్వ.

కనిగిరి రిజర్వాయర్ (పాటూరుకాల్వ) 2 వ మైలువద్ద బాటుకువంతెన చెక్కయెగిరిపోయి చాలకాలమైంది. చీకట్లో చాలమంది పడ్డారుగూడ. ప్రమాదం. ఇప్పటికైనా చెక్కవేయించండి. —చంద్రయ్య.

ఇస్కపల్లి

కో-ఆపరేటివ్‌వారు యేఆనందములోవతో యీనెల కోటా చక్కెర తేవటం మునిసిపోయింది -పారుడు

* * *

ఇలాంటి బడమ్మోరు మాకెందుకండీ? పిల్లలకు విద్యగరిపే అమ్మవార్నుంపండి. —పేరెంటు

కందుకూరు

పోగాకు కాడ కొ స్తమిడిస్తే మంచిది.—మిస్టర్.



క్షీరబల

పక్షవాతము - రక్తవాతము - కీళ్లనొప్పులు మొదలగు సమస్త వాతవ్యాధుల పోగొట్టును.

కల్పాశ్రమము — నెల్లూరు

DERMINAL డెర్మినాల్

అన్ని చర్మవ్యాధులకు దివ్య ఔషధము

తీట, గజ్జి, దురదలు, పగుళ్లు, రొంటితీట, తామరవ్యాధి, కాళ్లపగుళ్లు, కురుపులు, మంగలకత్తి వల్ల వచ్చేగజ్జి, కురుపులు వగయిరా అన్నిచర్మవ్యాధులు నివారణ అగును.

పెద్దబుడ్డి వెల 1-2-0. చిన్నబుడ్డి వెల 0-8-0. అన్నిషాపులలో దొరకును. లేదా యీక్రింది విలాసమునకువ్రాయుడు.

ది ఇండియన్ డ్రగ్‌హవుస్

నె 52 శ్రీనివాసన్ అగ్రహారం :: :: :: :: :: మైసూరు.

విటా - అశోక

స్త్రీలపాలిటి వరప్రసాదిని

శ్వేత రక్తప్రదరములు, బురుకూలు, బురుబద్ధము, నడుమునొప్పి, విర్రలేకుండుట బలహీనము, మొదలగు గర్భాశయవ్యాధుల పోగొట్టి టానిక్కుగా పనిచేయును.

వెల సీసా రు 2-8-0.

సి. ఆర్. గోపాల్ బ్రదర్స్

ట్రంకురోడ్డు-నెల్లూరు.

పాత్రుడుగారి బాలసంజీవిని (Regd.)

పిల్లల లివర్ & ప్లీహ వ్యాధులను నివారించును

డాక్టర్ పిళ్లా పాపయ్యా పాత్రుడు అండ్ బ్రదర్,

11, దక్షిణమాడవీధి, మైలాపూరు, మదరాసు.

కుంభకోణము బ్రాంచి: 7, సారంగపాణికోవిల, తూర్పువీధి. | తిరుచినాపల్లి బ్రాంచి: 15, పుగళియవిళ్లవీధి, తెప్పకుళం. P. O.

అన్ని మందులషాపులలోను దొరకును,

డాక్టరు. కోరా దంతాసుపత్రి — నెల్లూరు.



15సంవత్సరాలనుండి డా. కోరా నెల్లూరులో ఎందువల్ల వుండగలిగారు? ఇతరులనేకమంది వచ్చారు-పోయారు ఎందువల్ల? మీరే ఆలోచించండి.

పండ్లు కట్టించుకొని సౌందర్యమును, మంచి నమలుడు శక్తినికలిగి ఆరోగ్యమునుపొందుడు,

పండ్లకు సంబంధించి అన్నిచికిత్సలకు సలహాపొందుడు.

హిమగిరి తైలం (REGD.)



ఈమె తన తలదములకూ, అభ్యంగన స్నానమునకూ ఈ తైలమునే వాడుచున్నది.

ఈమె అందరికి చెప్పునది ఏమిటి? ఈ తైలము వలన నాకు తలపోటు, తలనొప్పి, కండ్లు మంట, వెంట్రుకలు రాలుట ఈలాటి వ్యాధులు మాయమైపోయి నెమ్మదిగా వున్నాను. ఉదినమే ఒక బుడ్డి తైలమును వాడుడు.

నూరు మందులకన్న ఒక బుడ్డి తైలము శ్రేష్ఠము.

స్టాకిస్టు:—

Dr. K. సుబ్బరామయ్య L. M. P. కావలి.

సి. సుబ్బరావు & Sons ట్రంకురోడ్డు - నెల్లూరు.

క్రిష్ణా & Sons కర్నూల్.

తయారు చేయువారు:—

RATAN MISRI DEPOT, BANGALORE CITY

రంధ్రాన్వేషి.

* పెండ్లిండ్లు రేషను.

* అజాదా అజాదా?

* హిందూ నాగరలిపి.

తమరేషగా ముందుగా పంపండి.

అని పెండ్లి పిలుపులలో వేయడం చెల్లదని ఎప్పుడూ నా వాదం. ఒకపూటకు చెల్లినా రెండోపూట విందుకు యిది చెల్లదు. ఎందుకంటే పావుసేరుకు పైన మోసుకోని పోవాలంటే అధికారుల ఉత్తర్వు కావాల. అప్పుడు విందు చేసినాయన, ఆరగించినాయన యిద్దరూ నేరస్థులౌతారు.

ఇంతవరకు ఏశుభకార్యంగాని పట్టుకోలేదుకాబట్టి సాగిపోతున్నదిగాని, పట్టుకుంటే, 50 మందికిపైన యేపెండ్లిలోగాని భోజనంచేస్తే తప్పే! కేసుపెట్టితే తప్పించుకోలేరు. ఈమధ్య ప్రభుత్వం - తమరేషగా మే తెచ్చుకొన్నను 50 మందికిపైన భోజనంచేయరాదని శాసించింది. కాబట్టి పార్టీకొంపలవారు జాగ్రత!

అజాద్?

హిందీ మాటలు చాలా మర్డర్ అయిపోతున్నవి. వరిచేయవలసిన పత్రికలే యీతప్పులుచేస్తే వర్లెల వారిని ఇంకా అనాలనా? చూడండి ఆజాద్ (స్వతంత్ర) సేనను ఆజాద్ అంటారు. నెల్లూరు మ్యూన్ సిపెంసీగూడా అజాద్ అని జైహింద్ పుస్తకానికి అమ్మకం వ్రాత తగిలించింది. తప్పులకు ఆంధ్రపత్రిక అగ్రగాంబూలం. అయితే అక్కడవుండే శాస్త్రిల్లు యితరుల భాషలలో తప్పులు పట్టబోతారు. కృపలానీని కృపాలిని అంటుంది. ఇక ఆయన రాష్ట్రపతి అయినాడు కాబట్టి యీ సంవత్సరం ఆయనపేరు పాపం! ఎంత వికారాన్ని పొందుతుందో!

డాక్టర్ సుశీలా నయ్యార్, ప్యారీలాల్ చెల్లెలు - గుజరాతీఆమె! ఆమెను మ నె వా రు నాయర్ చేసి మలయాళీ తాయం తలబజాట్టినారు.

సర్ జోసఫ్‌భోరె - భోర్ అయినాడు. అమెరికా భైరన్సును పత్రిక - ప్రతలు వారు లేనుకోవి విక్రయాలు చేస్తున్నవి. ఖాయిదె-అజాం (జిన్నా) ఖాయిద్ అజాం, నవాబ్‌జాదా - జాదా అవుతారు. బర్మాభాషలో 'ఊ' అంటే ఇంగ్లీషు మిస్టరు మన శ్రీ. ఉ.న.ఉ అంగ్ సా మొదలైనవి. వీటికిముందు మనవాళు శ్రీ కలుపు తారు.

అరెస్టు - ఎరెస్టు అవుతుంది. మన సంస్కృత పదం బీభత్సమే ఆంధ్రపత్రికలో బీబత్సంకాగా వరాయిపదాల సంగతెందుకు అంటారా? చిత్రం.

హిందూస్థానీ - నాగరలిపి.

హిందుస్థానివిషయమై పాకిస్థానంత అయివున్నది. ముస్లింల ప్రీతికొరకు కాంగ్రెసువారు సీతాదేవి, వాల్మీకి విశ్వామిత్ర అనిగూడ పాఠ్యపుస్తకాలలో వ్రాయసునహించినా, లీగువారుమాత్రం సామాన్య భాషలో పారసీకపదాల గ్రుమ్మరించడం మానలేదు. ప్రతిక్రియగా మనవారు సంస్కృతమయం చేయ సాగినారు. లిపిలో నాగరి పారసీకముల వాడవచ్చునని, గాంధిజీ రెండులిపుల తప్పకనేర్చుకోమన్నారు. కాని, మదరాసు రాష్ట్రంలో హింది పరీక్షలుపోయే ఉద్యోగులుమాత్రం పారసీకలిపినే నేర్చుకోవాలనడం అన్యాయం. కాబట్టి ప్రభుత్వం వెంటనే రెండు లిపులకు అవకాశం యివ్వెదరుగాక.

స్థానికసంస్థల యెన్నికల్లో రంగులు

కాంగ్రెసుకు పసుపు - ముస్లింలీగు ఆకుపచ్చ - కమ్యూనిస్టు యెఱుపు - ఆంధ్ర స్వ రా జ్య పా ర్టీ ఐహాళ పీలిరంగువారలు - రాడికల్ డిమోక్రాటిక్ పీలిరంగు - నేషనలిస్టు ముస్లింమస్లీలు తెలుపు - షెడ్యూలు ఫెడరేషను ఐహాళ తెల్లదారలుంటవి.

మన ప్రకాశంగారు

ఢిల్లీలో నెహ్రూ ప్రభృతులను 23 తేది కలసి కొని సంప్రతించారు. 24 తేది మద్రాసుకు విమానంలో వచ్చియుంటారు.

నేతాజీ లేడా?

నేతాజీ 1945 ఆగష్టు తే 18 దిన విమాన ప్రమాదంలో ఒడలు చాలాచోట్ల కాలి చని పోయాడని, దానివిషయమై చెంతనుండిన 8 మందిని టోకియోలో విచారించి దృఢంగా తెలిసికున్నామని మలయా యూనియను ప్రచారశాఖ కార్యాలయంవారు తెలుపుతున్నారు.

కాని అదంతా అబద్ధం, వారితోటివుండిన వారిని సింగపూరులోకలిసికోని విచారించాను. వారు బ్రతికేవున్నారని ఫార్వర్డుబ్లాక్ అధ్యక్షుడు కాష్టూలింగు చెబుతున్నారు.

తిమ్మారెడ్డిగారు ఉపాధ్యక్షులు రాష్ట్రకాంగ్రెస్ యెన్నికలో

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సర్వసభ్య సమావేశము ఏలూరులో ఆచార్య రంగాగారి అధ్యక్షతను జరిగింది ఉపాధ్యక్షపదవికి పి. తిమ్మారెడ్డిగారున్ను, పోటీగా కల్లూరు సుబ్బారావు, నియలానీసాహెబుగారలు నిలిచిరి. కల్లూరు సుబ్బారావుగారు వదలు కొన్నందున నియలానీసాహెబుగారికి తిమ్మారెడ్డిగారికి పోటీజరిగి తిమ్మారెడ్డిగారికి 130 వోట్లు, నియలానీగారికి 28 వోట్లురాగా తిమ్మారెడ్డిగారు ఉపాధ్యక్షులుగా గెలుపొందిరి.

మంత్రివర్గముమీద విశ్వాసంజూపుతూ ప్రకాశంగారి ఖాదీతీర్మానమును బలపరుస్తూ వలంటీరు కళాశాల విర్మాణము వగైరా తీర్మానములుజేసిరి.

—మా. వి.

సాధారణవార్తలు.

ధూమనిషేధం

అనంతపురంజిల్లా ముత్యాలచెరువులో అక్టోబరు 1 తేదినుండి మద్యనిషేధంతోబాటు పొగనీల్చడం గూడా మానివేశారు. ఎవరన్నాపీల్చినా గ్రామపెద్దలు శిక్షిస్తున్నారు.

పెట్రోల్‌రేషను పెంచలేదు.

ప్రింటింగ్ యిబ్బందివల్ల అరగాలను కూపనుమీద గాలను చొప్పున తీసికోవచ్చునేగాని రేషను పెంచలేదన్నారు.

పంచాయతీబోర్డుల జీవితం.

పంచాయతీబోర్డుల జీవితాలను ప్రభుత్వంవారు మార్చి ఆఖరుదాక పెంచారు.

స్థానికసంస్థల పాతమెంబర్లు.

మునిసిపాలిటీకి డిసెంబరు 20, జిల్లాబోర్డుకు నవంబరు 1 తేదివరకు పాతమెంబర్లుంటారు. తర్వాత జి॥ బోర్డులకు జిల్లా కలెక్టర్లు స్పెషలాఫీసర్లుగా వుంటారు.

కాంగ్రెస్ సేవాసంఘం.

సేవకులుగా చేరువారు నవంబరు 10 తేదిలోగా అర్జీల పంపవలెను.

నిర్బంధ హిందూస్థానీ.

చెన్నరాష్ట్రములో అన్ని హైస్కూళ్లయందు హిందూస్థానీ బోధ నిర్బంధంగా చేయాలని, రేపు జనవరినుండి యిపుడుండే హైస్కూళ్ళుగాక ఇంకా 200 స్కూళ్ళలో మొదలెట్టారని, మిగతాస్కూళ్ళలో వచ్చే సంవత్సరం ఆ పని పూర్తిచేస్తారని తెలుస్తున్నది. కాని విద్యార్థులను బలవంతంపరచరు.

యస్. యస్. యల్. సి. ఫీజులు.

అయా విద్యాలయాధికార్లదే ఆ బాధ్యత కాని నాకేమీ సంబంధం లేదన్నారు విద్యాశాఖ మంత్రి.

ఉద్యోగుల జీతాలు.

ఉ ద్యో గు ల జీతాల పెంపుదలనూర్చి అర్బ 24 తేదితో పూర్తగునని యు నవంబరునుండి జీతాల పెంపుదల అమల్లోకి వచ్చునని నైరియున్నది. అన్నిటికన్న మన మద్రాసురాష్ట్రంలోనేనట తక్కువ జీతాలు.

బత్తైపోయింది.

నా బర్రె 20 రోజులక్రిందట మాగ్రామచెరువులో అనగా కలిగిరి రిజర్వాయరు చెరువులో తోలంగా వారుకప్రకారం సాయంత్రమునకు యింటికిరాలేదు. అబర్రెను ఎవరోవకరు నాబర్రెఅని తోలుకొనిపోయినట్లు చెప్పినారు. వాళ్ళచహాల నల్లని పొడుగాటిమనిషి (5 అడుగులఎత్తు) నోవల కార్చిన మచ్చకలదు సుమారైన లావుగలమనిషి అని తెలుస్తున్నది. బర్రె గుర్తులు. 1. మమూలైన నలుపు రంగుగలది. 2. కోరకొమ్ములు. 3. ఏందుచూలు. (యిప్పటికి యీనియుండవచ్చును.) 4. సుమారు నాలుగున్నర జానల ఎత్తు. 5. దేహముమీద వెండ్రుకలు తెలుపుగానుండును. 6. మట్టపముల యినదబ్బె. పై గుర్తులుగల బర్రెమగాని, మనిషినిగాని పట్టుకున్నవారికి 25—0—0 రూ. బహుమానం యివ్వబడును.

అలదంకి సుబ్రహ్మణ్యాచార్యులు.

ఆర్డీపురంగ్రామం.

నెల్లూరు సబార్డినేటు జెడ్జి కోర్టులో

ఆసలు 141/1944.

శ్రీ రాజారావు ప్రద్యుమ్న క్రిష్ణ మహీపతి సూర్య రావు బహద్దూరువారు కోలంకరాజావారు వాది.

30 పైడా బాలసుబ్రహ్మణ్యంరెడ్డివగైరాలు ప్రతివాద్లు

30 వ ప్రతివాదికి నోటీసు.

ఈ నెంబర్ను వాది మీ వగయిరాలమీద వేసి యున్న దావాలో మీరు ఆక్షేపణయున్నయడల 12-11-46 తేదిన పైకోర్టుకు హాజరై తెలుపుకోవలయును. లేనియడల మీపరోక్షమున దావా తీర్మానించబడునని యిందుమూలకముగా తెలుపడమైనది.

టి. సి. రాఘవయ్య, వాది-అడ్వకేటు.

నెల్లూరు జిల్లాకోర్టులో.

O. P. No. 111/1946.

Sub court O. P. No 38/45.

జి. శ్రీనివాసులునాయుడు Receiver in O. S. No. 20/1943 sub-court Nellore పిటీషనరు.

1. వి. రాంబిరర్మపురి శ్రీకృష్ణదేశికాచార్యులు రెస్పాండెంటు.

నోటీసు.

వేలూరు సుబ్రహ్మణ్యంనాయుడిపేరటికి 1.వ రెస్పాండెంటుకి రాంబి ధర్మపురి శ్రీకృష్ణదేశికాచార్యులు తన తాలూకు స్థిరాస్తిని అదుమానంపుంచి తే 22-4-1919 దిన వ్రాయించియిచ్చిన చూపుడు అదుమానపత్రంక్రింద చేరవలసినమొత్తంను డిక్లేరు చేయించి సదరుమొత్తంనకు డిక్రియిప్పించమని పిటిషనరు పైపిటిషనుదాఖలుచేసినందుకు 1.వ రెస్పాండెంటు తనకుగల ఆక్షేపణలు తెలుపుకొనుటకు తే 28-10-46 దికి వాయిదావేయబడియున్నది.

యం. వి. సుబ్బారావు, పిటిషనరు అడ్వకేటు.

మనవి

ఆనందసుధ సమస్త వ్యాధులకు 8 ఔ॥ సీసా రు 3—0—0.

*

ఆరోగ్యసుధ సమస్తసెగ సవాయి వ్యాధులకు మేహములకు 60 మాత్రలు రు 4—0—0.

*

స్త్రీసుధ స్త్రీల సమస్త వ్యాధులకు 60 మాత్రలు రు 4—0—0.

*

Note:- మా 250 రకముల మందులను మా గ్రంథములను మావద్దను మా ఏజంట్లు అందరివద్దను ఎల్లప్పుడు సిద్ధముగా నుండును.

డాక్టర్ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి & సన్సు, రాజమండ్రి :: (M.S. M. RY.)

సుధాచంద్రిక.

"అన్ని శగలను అద్భుతముగ తగ్గించును"

అన్నిచోట్ల దొరకును

క్షీరసముద్రం ఫార్మసీ.

దానవాయిపేట :: రాజమండ్రి.

మూలవ్యాధి

మూలవ్యాధులు, భగందరాలు, బూటీలు ఎంతకాలాన్నుంచివున్నా, ఏ పరిస్థితులలోనున్నా, ఆపరేషనులేకనే త్వరలో నెమ్మది చేయబడును.

డాక్టర్ : ధనంజయనాయుడు, శిలరంవారివీధి - నెల్లూరు.

పక్షవాతమునకు

PARALYSIS CURE (Regd)

మా మందు అమోఘంగా పనిచేస్తుంది. అవ్యాధి బాధనుండి మిమ్ములను విముక్తులజేస్తుంది. దిగులు పడనవసరంలేదు. వారం మందు రు 7—0—0.

డాక్టరు బొమ్మా కేశవులు (పక్షవాత స్పెషలిస్టు) - నెల్లూరు.

నెల్లూరులో గొప్ప వస్త్రాలయం.

శ్రీ

దివాకర స్టోర్స్

ట్రంకురోడ్డు, : : నెల్లూరు.

శాస్త్రీయమైన ఆయుర్వేద ఔషధములకు

వెంకటేశ్వర ఆయుర్వేద నిలయము

(చింతలూరువారి)

బ్రాంచి: ట్రంకురోడ్డు, నెల్లూరు.

కుష్టు * బొల్లి అన్నిరకముల కుష్ఠులకు, బొల్లి వ్యాధులకు, ఇతర చర్మవ్యాధులకు గ్యారంటీగా పనిచేయునవి మా ఔషధరాజములే!!

క్రొత్తగా అచ్చువేయబడిన మా తెలుగు పెద్దకేటలాగులు, 10 భాషలలో ముద్రించియున్న కేటలాగులు, యోగ్యతాపత్రములు ఉచితము.

రెడ్డి & కో., (రిజిష్టర్డ్) H.O. గోపాలపురం (వయా) తణుకు తా. గోదావరిజిల్లా.

బ్రాంచి ఆఫీసులు-

బెజవాడ గాంధినగరం | అత్తిలి బస్‌రోడ్ | నాస్తైరు R.S. | కటక్ బక్సిబజార్ | సికిందరాబాద్ 3580, కింగ్సువే

Printed and Published by N. V. Rama Naidu, at the Zamin Ryot Power Press, Danduvari Street, Nellore.